చైతన్యరథం

# మనసంతా పోలవరమే...

- నా శ్రమంతా బూడిదలో పోసిన పన్నీరు చేశారు
- ప్రాజెక్ట్ దుస్థితి బాధ, ఆవేదన, కోపాన్ని కల్గిస్తోంది
- జగన్ క్షమించరాని నేరం చేశారు
- మూర్ఖుడి పరిపాలనలకు పోలవరం ఓ కేస్ స్టడీ
- రివర్స్ టెండరింగ్‌తో ప్రాజెక్ట్ కుదేలైంది
- 2020కి పూర్తవాల్సిన ప్రాజెక్ట్‌ను అస్తవ్యస్తం చేశారు
- పోలవరం వద్ద విలేకరుల సమావేశంలో సీఎం చంద్రబాబు
- పోలవరానికి 31వ సారి పర్యటన



పోలవరం, చైతన్యరథం: రాష్ట్రానికి జీవనాడి లాంటి పోలవరాన్ని పూర్తి చేసి ఆంధ్రప్రదేశ్‌ను కరువు రహిత రాష్ట్రంగా మార్చాలని ఐదేళ్ల పాటు కష్ట పడ్డ చంద్రబాబు... ఐదేళ్ల తర్వాత పోలవరం ప్రాజెక్ట్ దుస్థితి చూసి ఖిన్నుడయ్యారు. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి క్షేత్రస్థాయి పర్యటనగా సోమవారం పోలవరం సందర్శనకు వెళ్లారు. ఆయన పర్యటన ఆసాంతం ఆవేదనతో సాగింది. "పోలవరం ప్రాజెక్ట్ దుస్థితి చూస్తుంటే అందరికంటే ఎక్కువ బాధ నాకే వేస్తోంది. నా మనసంతా పోలవరమే. అందరికన్నా ఎక్కువ సార్లు నేను పోలవరాన్ని సందర్శించాను. ఇక్కడి రావడం నాకు ఇది 31వ సారి. వందకు పైగా సమీక్షలు చేశాను. 2014-19 మధ్య కాలంలో 72 శాతం ప్రాజెక్ట్ పూర్తయింది. కానీ ప్రభుత్వం మారిన తర్వాత ప్రాజెక్టును అస్తవ్యస్తం చేశారు. నేను పడ్డ కష్టాన్నంతా బూడిదలో పోసిన పన్నీరు చేశారు" అని బాధ, ఆవేదన నిండిన స్వరంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పారు. 2020 నాటికి పూర్తవ్వాల్సిన ప్రాజెక్టును జగన్ రెడ్డి ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ చేపట్టి ప్రాజెక్ట్ కుదేలయ్యేలా చేసిందని బాధపడ్డారు. ప్రజా ధనమంతా వృథా అయిపోయిందని, విలువైన కాలం హరించుకుపోయిందని, ఓ మూర్ఖుడు, రాజకీయాలకు ఎందుకు పనికిరాని వాడు ముఖ్యమంత్రి అయితే ఎలా ఉంటుందో పోలవరం ఓ కేసు స్టడీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డి చేసిన నిర్వాకం కారణంగా ప్రాజెక్ట్ పూర్తవ్వడానికి కనీసంగా మరో నాలుగేళ్లు పడుతుందని అధికారులు చెబుతున్నారంటూ చాలా ఆవేదనతో చెప్పారు. ప్రాజెక్ట్‌ను చూడడానికి కూడా జగన్‌రెడ్డి ప్రభుత్వం తనకు అనుమతి ఇవ్వలేదని చెప్పారు. ఆంధ్ర ప్రజల జీవనాడి అయిన పోలవరాన్ని పూర్తిచేసి రాష్ట్రంలో కరువు అన్నదే లేకుండా చేయాలన్న తన కలను కల్లలు చేసేలా జగన్‌రెడ్డి వ్యవహరించిన తీరుపై చంద్రబాబు లో బాధ, ఆవేదన, కోపం అన్నీ ఒక్కసారిగా కనిపించాయి. "పోలవరం పరిస్థితి చూస్తుంటే బాధ, ఆవేదన, కోపం పెల్లుబుకుతోంది. కానీ వీటన్నింటినీ నిగ్రహించుకొని ఈ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్లాల్సి ఉంది" అని ఆయన అన్నారు. సోమవారం పోలవరం ప్రాజెక్ట్‌ను పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు... అనంతరం అక్కడే విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

## జగన్‌రెడ్డిది క్షమించరాని నేరం

పోలవరం ప్రాజెక్ట్ ఆది నుండి ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొందని చంద్రబాబు అన్నారు. తాను 2014లో ఎన్నికల్లో గెలిచిన వెంటనే తెలంగాణలో ఉన్న ముంపు మండలాలు ఏడింటినీ ఏపీలో కలిపితేనే ప్రమాణస్వీకారం చేస్తానని పట్టుబట్టి సాధించామని, ఆనాడు అది జరగబట్టే పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం చేయగలుగుతున్నామని చెప్పారు. పోలవరం కోసం తాను పగలు, రేయి శ్రమించానని, పండుగ రోజు కూడా నాగపూర్ వెళ్లి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి ప్రాజెక్ట్ పనులు వేగంగా జరిగేలా కృషి చేశానని గుర్తు చేశారు. ప్రాజెక్ట్‌కు అవసరమైన భూసేకరణకు కూడా కొంతమంది సమస్యలు సృష్టిస్తే, వారితో ప్రత్యేకంగా మాట్లాడి నచ్చచెప్పి, వారికి మంచి పునరావాస ప్యాకేజీ ఇచ్చి ప్రాజెక్ట్ పనులు ఆగకుండా చర్యలు తీసుకున్నానని చెప్పారు. కానీ ప్రభుత్వం మారగానే అధికారం చేపట్టిన రోజునే రివర్స్ టెండరింగ్‌కు వెళ్తామని, కాంట్రాక్టర్‌ను మారుస్తామని ప్రకటించారని, నాలుగు రోజులకే కాంట్రాక్టర్‌ను పంపించి వేశారని చెప్పారు. అంతేకాకుండా అక్కడ పని చేస్తున్న అధికారులందర్నీ కూడా బదిలీ చేశారని, ఏమీ తెలియని అధికారులను అక్కడ నియమించారని చెప్పారు. కీలకమైన పనులు చేపట్టాల్సి ఉన్నందున కాంట్రాక్టర్‌ను మార్చవద్దని, కొత్త కాంట్రాక్టర్ వస్తే ఎవర్ని బాధ్యుల్ని చేయాలో అర్థంకాని పరిస్థితి అని కేంద్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ వినకుండా మూర్ఖంగా ప్రవర్తించారని చెప్పారు. దాని ఫలితంగానే 2019-20 ఏడాదిలో గోదావరికి వచ్చిన రెండు వరదల్లో ప్రాజెక్ట్ కొట్టుకుపోయిందని చెప్పారు. కానీ దాని వల్ల జరిగిన నష్టాన్ని కనుక్కోవడానికి కూడా సంవత్సరం సమయం పట్టిందని చెప్పారు.

2019 సీజన్ పూర్తయ్యేలోపు కాఫర్ డ్యామ్‌ను పూర్తి చేయడానికి మిగిలి పోయిన పనులు చేయాల్సి ఉందని, కానీ కాంట్రాక్టర్‌ను, అధికారులను మార్చడంతో ఆ పనులు పూర్తి చేయలేక పోవడంతో ప్రాజెక్ట్ కొట్టుకుపోయిందని చెప్పారు. కాంట్రాక్టర్‌ను మార్చకుండా ఉండిఉంటే 2020 చివరి నాటికి ప్రాజెక్ట్ పూర్తయ్యేదని, కానీ జగన్ రెడ్డి తన మూర్ఖపు చర్యలతో రాష్ట్ర ప్రజలకు, పోలవరానికి శాపంలా మారాడని అన్నారు. పోలవరం విషయంలో జగన్‌రెడ్డి క్షమించరాని నేరం చేశారని అన్నారు. సాగు నీటి రంగం ప్రాధాన్యతను గుర్తించి తాము ఏడాదికి సగటున 13,683 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని చెప్పారు. జగన్‌రెడ్డి ప్రభుత్వానికి నిధులు అధికంగా ఉన్నప్పటికీ ఏడాదికి సగటున 7,100కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసిందని, అవీ కూడా కాంట్రాక్టర్లకు అడ్వాన్స్‌లు ఇవ్వడానికే ఉపయోగించారు కానీ పనులు చేయడానికి కాదని చంద్రబాబు తెలిపారు.

## ప్రజా ధనం వృథా

జగన్‌రెడ్డి చేసిన నిర్వాకం కారణంగా డయాఫ్రమ్ వాల్ నాలుగు చోట్ల తెగిపోయిందని, 35శాతం డ్యామేజ్ అయిందని చంద్రబాబు చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో యుద్ధ ప్రాతిపదికన రెండు సీజన్లలో 446 కోట్ల రూపాయల ఖర్చుతో డయాఫ్రమ్ వాల్ నిర్మించినట్లు చెప్పారు. ఇప్పుడు మరమ్మత్తుల కోసం తెగిన ప్రాంతం వరకు సమాంతర గోడ కట్టడానికే 447 కోట్ల రూపాయలు అవుతుందని, అయినప్పటికీ డయాఫ్రమ్ వాల్ భద్రంగా ఉంటుందన్న గ్యారంటీ లేదంటున్నారని చెప్పారు. అలా కాకుండా మొత్తం గోడ కట్టడానికి 990 కోట్ల రూపాయలు అవుతుందని అధికారులు తనకు చెప్పినట్లు తెలిపారు. అదే విధంగా ఎగువన, దిగువన ఉన్న కాఫర్ డ్యామ్ కూడా దెబ్బతిందని, తమ ప్రభుత్వ హయంలో ఈ రెండింటినీ 550కోట్ల రూపాయలతో నిర్మించామని, అయితే వీటి మరమ్మత్తులకు రెండు వేల కోట్ల రూపాయలు అవుతుందో, ఇంకా ఎంత అవుతుందో చెప్పలేని పరిస్థితి అని అన్నారు. ఇవి పూర్తవ్వడానికి మరో నాలుగు సీజన్లు పడుతుందని, అంటే మరో నాలుగేళ్ల సమయం పడుతుందని అధికారులు చెప్తున్నారని తెలిపారు. జగన్‌రెడ్డి మూర్ఖపు చర్యలు వల్ల వేల కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అయ్యిందని, విలువైన సమయం హరించుకుపోయిందని చెప్పారు. 2020చివరి నాటికి పూర్తవ్వాల్సిన ప్రాజెక్ట్ భవిష్యత్తుతో జగన్‌రెడ్డి ఆడుకున్నాడని, ఇప్పుడు పదేళ్ల సమయం అదనంగా తీసుకుంటుందని, ప్రాజెక్ట్ ఖర్చు కూడా పెరిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

## జగన్‌రెడ్డి మూర్ఖత్వంపై ప్రజల్లో చర్చ జరగాలి

పోలవరం ప్రాజెక్ట్‌ను త్వరగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని చంద్రబాబు అన్నారు. ఈ ప్రాజెక్ట్‌కు ఈ దుస్థితి కల్పించిన వారిని చట్ట ప్రకారం శిక్షించాల్సిందే అన్నారు. ప్రజలు వేసిన శిక్ష వారికి సరిపోదన్నారు. జగన్‌రెడ్డి అనుభవం లేకనే ఈ విధంగా ప్రాజెక్ట్‌ను నాశనం చేశారా అని ఒక విలేకరి ప్రశ్నించగా అనుభవం లేకపోవడం కాదు మూర్ఖత్వం అని చంద్రబాబు చెప్పారు. తనకు ఏమీ తెలియకున్నా ఇష్టాను సారంగా వ్యవహరించినా సరిపోతుందనే ప్రవర్తన కారణంగానే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. రాజకీయాల్లో ఉండదగిన వ్యక్తి జగన్ కాదని, అటువంటి వ్యక్తికి అధికారం ఇస్తే ఏమౌతుందో అనే దానికి పోలవరం ఒక కేస్ స్టడీ అని అన్నారు. జగన్‌రెడ్డి మూర్ఖపు చర్యలు రాష్ట్రానికి శాపంగా మారాయని, అందులో పోలవరం ఒకటని, వీటన్నింటిపై ప్రజల్లో చర్చ జరగాల్సిన అవసరం ఉందని చంద్రబాబు అన్నారు. ఇప్పటి వరకు అధికారుల నుండి తాను ప్రాథమికంగా సమాచారం తీసుకున్నానని, తాను ఇంకా పూర్తిగా అధ్యయనం చేసి మరలా వివరణాత్మకంగా మాట్లాడతానని చెప్పారు. కేంద్రంలోనూ జలవనరుల శాఖకు కొత్త మంత్రి వచ్చారని, ప్రస్తుత పోలవరం పరిస్థితిపై కేంద్ర పెద్దలు, అధికారులతో చర్చించాల్సి ఉందని అన్నారు. చంద్రబాబుతోపాటు విలేకరుల సమావేశంలో రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామనాయుడు, రాష్ట్ర సమాచార, ప్రజా సంబంధాల శాఖా మంత్రి కె.పార్థసారథి పాల్గొన్నారు.






చైతన్యరథం

# లోకేష్ 'ప్రజాదర్బార్'లో వినతుల వెల్లువ!

## నేనున్నానంటూ మంగళగిరి ప్రజలకు యువనేత భరోసా





అమరావతి(చైతన్యరథం): మంగళగిరి ప్రజలకోసం యువనేత నారా లోకేష్ నిర్వహిస్తున్న 'ప్రజాదర్బార్'కు అనూహ్య స్పందన లభిస్తోంది. నియోజకవర్గం నలుమూలల నుంచి వివిధవర్గాల ప్రజలు ఉండవల్లిలోని నివాసానికి చేరుకుని యువనేతకు తమ సమస్యలు విన్నవించుకుంటున్నారు. ఉదయం 7గంటల ప్రాంతానికే వందలాదిమంది ప్రజలు వినతిపత్రాలతో ఇంటివద్ద బారులు తీరుతున్నారు. మంగళగిరి ప్రజలను తమ కుటుంబసభ్యులుగా భావించే లోకేష్ ప్రతిఒక్కరి సమస్యను వింటూ నేనున్నానని భరోసా ఇస్తున్నారు. సోమవారం నాడు నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజలు తమ సమస్యలపై యువనేతను కలిసి తాము ఎదుర్కొంటున్న కష్టాలను తీర్చాలని విజ్ఞప్తి చేశారు. అంగన్‌వాడీలు, ఉపాధ్యాయులు తమ సమస్యలను యువనేత దృష్టికి తీసుకువచ్చారు. జీతాలు పెంచాలని అంగన్వాడీ టీచర్లు, బదిలీల కోసం ఉపాధ్యాయులు, ఉపాధి, ఉద్యోగాలు కల్పించాలని నిరుద్యోగుల నుంచి వినతులు అందాయి. విద్య, వైద్య ఖర్చులకు సాయం అందించాలని పలువురు కోరారు. వైసీపీ నేతలు అధికారాన్ని అడ్డుపెట్టుకుని తమ భూములను బలవంతంగా లాక్కున్నారని, తమకు న్యాయం చేయాలని యువనేతకు పెద్దఎత్తున ఫిర్యాదులు అందాయి. అందరి సమస్యలను ఓపిగ్గా విన్న లోకేష్.. సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపుతానంటూ భరోసా ఇవ్వడంతో మంగళగిరి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

















## అంజుమన్- యి- హిమాయతుల్ ఇస్లాం ఈద్గాలో..

# లోకేష్ బక్రీద్ ప్రార్థనలు

### ముస్లిం సోదరులకు యువనేత శుభాకాంక్షలు

మంగళగిరి(చైతన్యరథం): బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం మంగళగిరిలోని అంజుమన్- యి- హిమాయతుల్ ఇస్లాం ఈద్గాను సందర్శించారు. ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన యువనేత వారితో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈద్గా వద్ద యువనేతకు ఘనస్వాగతం లభించింది. ఇస్లాంలో త్యాగం, దాన గుణాలకు ప్రత్యేకమైన స్థానముందని, ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే పండుగ ఈద్ అల్ అదా (బక్రీద్) సమాన భావన పెంపొందిస్తుందని లోకేష్ అన్నారు. ప్రార్థనల అనంతరం లోకేష్ ముస్లిం సోదరులను ఆప్యాయంగా పలకరించి అందరితో ఫోటోలు దిగారు. వారు లోకేష్ దృష్టికి పలు సమస్యలు తీసుకొచ్చారు. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని లోకేష్ హామీ ఇచ్చారు.









# పార్టీకి ప్రభుత్వానికి మధ్య వారధి మీరే

- మీ కష్టాన్ని చూసి రాష్ట్ర అధ్యక్షుడిగా కీలక బాధ్యతలిచ్చాం
- సీనియర్ల సూచనలు, జూనియర్ల మద్దతుతో పార్టీలో యువరక్తాన్ని చేర్చండి
- పల్లా శ్రీనివాసరావుకు సీఎం చంద్రబాబు మార్గనిర్దేశం





అమరావతి (చైతన్యరథం): ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఐదేళ్లుగా పడిన కష్టం, పార్టీ బలోపేతం కోసం చేసిన కృషిని గుర్తించి అతిపెద్ద బాధ్యత అప్పగించామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన పల్లా శ్రీనివాస్‌తో సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన నేపథ్యంలో ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబును సోమవారం పల్లా శ్రీనివాస్ యాదవ్ కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. నమ్మకంతో అతిపెద్ద బాధ్యత మీకు అప్పగించాం.. సమర్థంగా నిర్వహించాలన్నారు. అధికారంలో ఉన్నపుడు ప్రతి కార్యకర్తను దగ్గర చేర్చుకోవాలి. ప్రతి ఒక్కరికీ తగు గౌరవం కల్పించాలి. ప్రత్యేకంగా యువతను పార్టీలోకి ఆహ్వానించాలి. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల నుండి యువతను రాజకీయాల్లోకి స్వాగతించాలి. యువతతోనే సమాజంలో మార్పులు సాధ్యమవుతాయి. జాతీయ అధ్యక్షుడిగా పార్టీ పరంగా, ముఖ్యమంత్రిగా ప్రభుత్వపరంగా అండగా ఉంటాను. నిత్యం కార్యకర్తలతో అనుసంధానమై పార్టీకి ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవాలి. పార్టీ పరంగా అన్ని రకాలుగా సంపూర్ణ మద్దతు ఇస్తాను. సీనియర్ల సూచనలు, జూనియర్ల, యువత మద్దతుతో పార్టీని మరింత బలోపేతం చేయాలి. వచ్చే నెల నుండి పార్టీ సభ్యత్వ నమోదు కూడా పునఃప్రారంభించాలి. పార్టీ కోసం పని చేసిన కార్యకర్తల్ని వీలైనంత త్వరగా నామినేటెడ్ పదవుల్లో నియమించి గౌరవించాలి. అదే సమయంలో పార్టీ కోసం పని చేసిన ప్రతి నాయకుడికీ తగిన గుర్తింపు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

### సంపూర్ణ మద్దతు: లోకేష్

అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌ను పల్లా శ్రీనివాస్ కలిసి, రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తన కంటే పెద్ద బాధ్యత మీపై ఉంచారని నారా లోకేష్ పేర్కొన్నారు. ప్రతి క్షణం కార్యకర్త నుండి నాయకుల వరకు అందరికీ తోడుగా నిలవాలి. కొన్ని ప్రాంతాల్లో కార్యకర్తలు, నాయకులు స్తబ్దుగా ఉన్నారని, వారందరినీ చురుకుగా పనిచేయించాల్సిన గురుతర బాధ్యత మీపై ఉందన్నారు. పార్టీ కార్యాలయంలో మెరుగైన వ్యవస్థను ఏర్పాటు చేయబోతున్నామని, తద్వారా ప్రతి మంత్రి కూడా నెలలో ఒక రోజు కనీసం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉండబోతున్నారని తెలిపారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు, నాయకుడికి సముచిత న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్టీ అధినాయకత్వం నుండి సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఏం కావాలన్నా అందించేందుకు పార్టీ సిద్ధంగా ఉందని నారా లోకేష్ తెలిపారు.

### అధినేత నమ్మకాన్ని నిలబెట్టుకుంటా: పల్లా

పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడం కోసం అనునిత్యం కష్టబడతానని, సీనియర్ల సలహాలతో పార్టీకి యువరక్తం ఎక్కించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ అన్నారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసేలా చొరవ తీసుకుంటానన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయబోనన్నారు. కష్టబడిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేసే బాధ్యత తీసుకుంటానని పల్లా శ్రీనివాస్ హామీ ఇచ్చారు.

# కోడెలకు ఒక న్యాయం... జగన్‌కు మరో న్యాయమా?

- అనుమతి లేకుండా ప్రభుత్వ ఆస్తులను వాడుకోవడం నేరం
- రూ.50 కోట్ల ప్రజాధనంతో కొనుగోలు చేసిన ఫర్నిచర్ జగన్‌రెడ్డి ఆధీనంలో
- రెండు వారాలుగా నియమాల మేరకు స్పందించని మాజీ ముఖ్యమంత్రి
- గతంలో ఫర్నిచర్ విషయంలో మాజీ సభాపతి కోడెలపై వైసీపీ నేతల దుష్ప్రచారం
- తప్పుడు ప్రచారం తాళలేక ఆత్మహత్యకు పాల్పడిన కోడెల
- జగన్‌రెడ్డిని కఠినంగా శిక్షించాలంటూ జోరందుకుంటున్న డిమాండ్‌లు
- గుంటూరు పోలీసులకు ఫిర్యాదు

అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ప్రజలు కోడై కూస్తున్నారు.. మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఫర్నిచర్ దొంగని. ప్రజాధనంతో కొనుగోలు చేసిన ఎలాంటి ఆస్తులైనా ప్రయివేట్ వ్యక్తుల ఆధీనంలో ఉండటం చట్టరీత్యా నేరం. జగన్‌రెడ్డి ప్రస్తుతం ఈ ఆరోపణలనే ఎదుర్కొంటున్నారు. సార్వత్రిక ఎన్నికలలో భారీ ఓటమి ఎదుర్కొన్నపుడే, జగన్ స్థాయి మాజీ ముఖ్యమంత్రిగా మారింది. ఆ ఓటమితో ఆయన ఆలోచన సరళిలో మార్పు రావాల్సి ఉంది. కానీ, అలా జరగలేదు. ఓటమిపాలైనా, ముఖ్యమంత్రిననే భావనతోనే వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆస్తులను సొంత అవసరాలకు వాడుకుంటున్నారు. ఇదే ఆయన చేసిన ప్రధాన నేరం. దీనికి శిక్ష ఏమిటి?

### జగన్ చేసిన నేరం

ప్రతిపక్ష నాయకుడిగా జగన్‌రెడ్డి తాడేపల్లిలో నిర్మించుకున్న రాజప్రాసాదంలాంటి భవనం గత ఐదేళ్లుగా చర్చలో ఉంది. దానికి ఎంత ఖర్చు అయ్యిందన్న అంశంపై పలు అంచనాలు ఉన్నాయి. వాస్తవం వెల్లడి కాకున్నా, భవన నిర్మాణస్థాయినిబట్టి దాని ఖర్చు వందల కోట్లలో ఉంటుందని సాధారణ అంచనా. 2019 ఎన్నికల్లో గద్దెనెక్కిన జగన్‌రెడ్డి తాడేపల్లి ప్యాలెస్‌ను ముఖ్యమంత్రి అధికార నివాసంగా మార్చుకొన్నారు. దీనికి ఎవరూ అభ్యంతరం పెట్టాల్సిన అవసరంలేదు. కానీ తనపై ఆరోపణలు రావడానికి ఆయన వ్యవహారమే కారణమైంది.

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన అమరావతి రాజధాని నిర్మాణంపై కన్నెర్ర చేసిన జగన్‌రెడ్డి సెక్రటేరియేట్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసి, తాడేపల్లి ప్యాలెస్‌కే పరిమితమయ్యారు. కేవలం కేబినెట్ సమావేశాలు జరిగినప్పుడే తప్పనిసరై మొక్కుబడిగా సెక్రటేరియేట్‌కు వెళ్లేవారు. అధికారిక సమావేశాలన్నీ తాడేపల్లి ప్యాలెస్‌లోనే జరిగాయి. ఇతర లావాదేవీలన్నీ కూడా అందులోనే కొనసాగాయి.

ప్రభుత్వానిదైనా, ప్రయివేట్ భవన్నానైనా ముఖ్యమంత్రి తన అధికార నివాసం చేసుకున్నపుడు -పాలనా కార్యక్రమాల నిర్వహణకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సదుపాయాలు కల్పిస్తుంది. అందుకు కొంత ఖర్చు చేస్తుంది. ముఖ్యమంత్రి వినియోగించుకున్నది ప్రయివేట్ భవనమైతే.. అధికారం కోల్పోయినపుడు, నియమాల ప్రకారం ప్రభుత్వ ఖర్చుతో ఏర్పాటు చేసిన సదుపాయాల సామాగ్రిని ప్రభుత్వానికి తిరిగి అప్పగించాలి. లేదా ప్రభుత్వం నిర్ధారించిన ధరల ప్రకారం విలువ చెల్లించాలి. అధికారం కోల్పోయిన గత రెండు వారాలుగా మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఈ రెంటిలో ఏదీ చేయలేదు. బాధ్యతగల మాజీ ముఖ్యమంత్రిగా ఈమేరకు ప్రభుత్వానికి తన మనోగతాన్ని తెలియజేయలేదు. ప్రభుత్వ ఆస్తిని తన సొంత ఆస్తి అన్న భావనతో వ్యక్తిగత అవసరాలకు వినియోగిస్తున్నారు.

### రూ.50 కోట్ల ప్రభుత్వ ఫర్నిచర్ జగన్ ఆధీనంలో..

వందలాది కోట్లతో తాడేపల్లి ప్యాలెస్‌ను కట్టుకున్న జగన్‌రెడ్డి.. తన కుటుంబ అవసరాల కోసం భారీఎత్తున సోఫాలు, కుర్చీలు, టేబుళ్లు, ఆటోమేటిక్ పరదాలు, ఎలక్ట్రిక్ పరికరాలు, ప్లాస్మా టీవీలు ఇతర వస్తువులను ప్రభుత్వ ధనంతో ఏర్పాటు చేసుకున్నారు. వీటిపై దాదాపు రూ.50 కోట్లు వ్యయమై ఉంటుందని అంచనా. ఈ విషయంపై సామాజిక మాధ్యమాలు, టీవీలు, పత్రికల్లో విమర్శలు వస్తున్నా ఇంతవరకు జగన్‌రెడ్డి స్పందించలేదు. ఈ నిర్లక్ష్య వైఖరిపై ప్రజల్లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### మాజీ స్పీకర్ కోడెల ఆత్మహత్యకు దారితీసిన దుష్ప్రచారం

2019 ఎన్నికల అనంతరం మే చివర్లో రాష్ట్ర శాసనసభ రద్దయ్యింది. డాక్టర్ కోడెల శివప్రసాద్‌రావు మాజీ సభాపతి అయ్యారు. కొద్ది రోజులనంతరం జూన్ మాసంలో తన వినియోగంలో ఉన్న ప్రభుత్వ ఫర్నిచర్‌ను తగిన ధరలకు ఉంచుకునేలా అనుమతి ఇవ్వాలని లేదా వెనక్కి తీసుకోవాలని జగన్ ప్రభుత్వానికి రెండు లేఖలు రాశారు. రాజకీయ దురుద్దేశంతో కోడెల లేఖలకు స్పందించకుండా జగన్ బృందం ఆయనపై పెద్దఎత్తున దుష్ప్రచారానికి పాల్పడింది. పైగా.. కొన్ని లక్షలు మాత్రమే విలువ చేసే ప్రభుత్వ ఫర్నిచర్‌ను కోడెల దొంగిలించారంటూ పదేళ్ల శిక్షపడేలా కేసులు బనాయించింది. తన వ్యక్తిత్వంపై వైసీపీ నేతల నిరంతర దాడులు, అవమానాలను భరించలేక మాజీ సభాపతి డాక్టర్ కోడెల శివ ప్రసాద్‌రావు 2019 సెప్టెంబర్‌లో హైదరాబాద్‌లో ఆత్మహత్యకు పాల్పడ్డారు.

### జగన్‌రెడ్డిని శిక్షించాలి

కోడెలది ఆత్మహత్య కాదని, జగన్ ప్రభుత్వ ప్రేరేపిత మరణమని ప్రజల్లో అప్పట్లో తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. అధికారంనుంచి తప్పుకున్న వెంటనే నియమాల ప్రకారం తగు నిర్ణయం తీసుకోవాలని డాక్టర్ కోడెల స్పందించారని.. ఓటమిపాలై రెండు వారాలైనా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అలా చేయలేదని.. ప్రభుత్వ ఆస్తులను వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడుకుంటున్న జగన్ రెడ్డిని చట్టం మేరకు కఠినంగా శిక్షించాలని డిమాండ్ పెరుగుతుంది. ఈమేరకు శనివారం గుంటూరు పోలీసులకు ఫిర్యాదు కూడా అందింది. ఆనాడు కొడెలపై నమోదు చేసిన కేసులను నేడు జగన్‌రెడ్డిపైనా నమోదు చేసి శిక్షించాలని సర్వత్రా వినపడుతోంది.

# ఎవడబ్బ సొమ్మని.. కులికేవూ.. జగన్!?



- 'రుషికొండ' రహస్యంపై రాష్ట్ర జనం ఫైర్
- విశాఖ తీరాన జగన్ ఆధునిక అంతఃపురం
- రాష్ట్రపతి, ప్రధాని కోసమంటూ కొత్త నాటకం
- పేరు పర్యాటకానిది.. సొమ్ము పేద జనానిది..
- నిరుపేద పెత్తందారు భారీ బరితెగింపు..
- పెదవులపై పేదల మాట - మనసులో విలాసాల బాట
- మరోసారి బయటపడ్డ జగన్ నిజస్వరూపం
- బాధ్యులపై కఠిన చర్యలకు నవ్యాంధ్రుల డిమాండ్

అమరావతి (చైతన్య రథం): గద్దెపైనున్న ఐదేళ్లూ జగన్మోహన్ రెడ్డి, తాను పేదల కోసమే పుట్టానని, పేదల పక్షపాతినని.. విపక్షనేతలే పెత్తందారీ ప్రతినిధులంటూ ఊదరకొట్టి రాజకీయ పబ్బం గడుపుకున్నారు. జగన్ మాటలు, చేతల్లోని వ్యత్యాసాన్ని గమనించిన రాష్ట్ర ప్రజలు సార్వత్రిక ఎన్నికల్లో నిర్ద్వందంగా తిరస్కరించడం తెలిసిందే. తాజాగా, మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నిజ స్వరూపాన్ని ఎత్తిచూపే 'రుషికొండ రహస్యం' రాష్ట్ర ప్రజలను షాక్‌కు గురి చేస్తోంది.

విశాఖ సముద్ర తీరాన రుషికొండపై రహస్యంగా సాగిన నిర్మాణాల గుట్టు రట్టై.. రాష్ట్ర ప్రజలను నివ్వెరపరుస్తోంది. జగన్ బండారం బయటపడటంతో ప్లేట్ ఫిరాయించి వైసీపీ వంది మాగధులు కొత్త డ్రామాకు తెరలేపుతున్నారు. రాష్ట్రానికి రాష్ట్రపతి, ప్రధానిలాంటి అత్యంత విశిష్ట వ్యక్తులు పర్యటనకు వచ్చినపుడు.. వాళ్లు కొలువుండటానికి వీలుగానూ నిర్మాణాలు చేపట్టినట్టు కొత్త పాట వినిపిస్తున్నారు. విశిష్ట వ్యక్తులు, విదేశీ ప్రముఖుల కోసం 29 రాష్ట్రాల్లో ఎక్కడా ఇలాంటి నిర్మాణాలు చేపట్టకపోయినా.. జగన్ చేసిన 'అతి'లో డ్రామాయే తప్ప వాస్తవం లేదని ప్రజలే పెదవి విరుస్తున్నారు. పైగా.. జగన్ కోసం జగన్ సర్కారు చేసిన విలాసవంతమైన భవన నిర్మాణాల బురదలోకి రాష్ట్రపతి, ప్రధానిలాంటి వాళ్లను లాగడం జగన్ దుష్ట నైజానికి నిదర్శనం కాకపోదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. 'రుషికొండ' రహస్యాన్ని ఒక్కసారి సింహావలోకనం చేస్తే..

రాష్ట్రంలోను, దేశంలోను, విదేశాల్లోనూ పదుల సంఖ్యలో ప్యాలెస్‌లు కట్టుకున్నా సంతృప్తిచెందని జగన్.. విశాఖలోని రుషికొండపై ప్రజాధనంతో రాజప్రాసాదాన్ని నిర్మించుకున్నారు. రూ.453 కోట్ల ప్రజాధనంతో అనైతికంగా నివాస, కార్యాలయ భవనాలు నిర్మించడం నవ్యాంధ్రలో దుమారం లేపుతోంది. మళ్లీ తానే ముఖ్యమంత్రి అవుతానని, విశాఖలోనే నివాసముంటానని చెబుతూ వచ్చిన జగన్.. అందుకు అనుగుణంగా రుషికొండకు గుండుకొట్టి 9.88 ఎకరాల్లో విలాసవంతమైన నిర్మాణాలు చేపట్టారు. -జగన్ ఓటమితో 'రుషికొండ రహస్యం' బట్టబయలవ్వడంతో.. ప్రజాధనం వృధాకు కారణమైన ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగాన్ని కఠినంగా శిక్షించాలన్న డిమాండ్ వస్తోంది. ఐదేళ్లుగా జగన్ అసమర్థ విధానాలతో వేసారిపోయిన జనం.. సార్వత్రిక ఎన్నికల్లో జగన్ పార్టీని, పరివారాన్ని తిప్పికొట్టారు. విపక్ష హోదా లేకుండా ఓడిపోవడమొక్కటే కాదు, జనం సొమ్ముతో జల్సాలకు బరితెగించిన సీఎంగానూ జగన్ చరిత్రలో మిగిలిపోతాడంటూ శాపనార్థాలు పెడుతున్నారు. నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీ అంటూ వారిపై ఐదేళ్లూ ప్రేమ నటిస్తూనే పూర్తిగా దగా చేసిన జగన్.. వందల కోట్ల ప్రజాధనాన్ని జల్సాల కోసం దుర్వినియోగం చేయడంపై జనం నిప్పులు చెరుగుతున్నారు.

## జరగాల్సిందంతా జరిగిపోయింది..

'రుషికొండ' బాగోతంతో ఆదినుంచీ రాష్ట్ర ప్రజలను వెర్రిబాగులను చేస్తోంది వైసీపీ. జగన్ కొలువుదీరడానికి విలాసవంతమైన భవనాలు నిర్మిస్తూనే.. వాటికి పర్యాటక ప్రాజెక్టు ముసుగేసింది. మళ్లీ జగనే గెలుస్తారని, సీఎంగా 30 ఏళ్లపాటు ఉంటారన్న భ్రమలకు అనుగుణంగానే అంతా సాగింది. అవినీతి ఒకటి తలిస్తే నీతి మరొకటి తలచినట్టు.. సార్వత్రిక ఎన్నికల్లో జగన్ పరాభవ ఓటమి చవిచూశాడు. రుషికొండపై కొలువు తీరాలనుకున్న జగన్ కలలు కల్లలయ్యాయి. తన అత్యాశతో -రుషికొండపై సృష్టించిన భారీ విధ్వంసం మాత్రం తీరని నష్టాన్నే మిగిల్చింది. ప్రజాధనం దుర్వినియోగానికి కారణమైంది. జగన్ భవనం కోసం.. గతంలో పర్యాటకశాఖ నిర్మించిన బలమైన భవనాల్ని కూలగొట్టారు.

సీఎం కోసం నివాస, కార్యాలయ భవనాల్ని కడుతూనే.. అప్పటి మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్, రోజా, అధికారులు అవి రిసార్టులేనంటూ బుకాయిస్తూ వచ్చారు. భవంతులు పూర్తైన దశలో సరికొత్త నాటకానికీ తెరలేపారు. కోటరీలో కీలకంగా వ్యవహరించిన ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మితో కమిటీ వేసి, రుషికొండ భవనాలు ముఖ్యమంత్రి నివాసానికి అనుకూలమని సిఫార్సు చేయించారు. వైసీపీ డ్రామాలను అప్పటికే అర్థం చేసుకున్న జనం.. ఆ పార్టీకి పరాభవ ఓటమినే ఇవ్వడంతో.. వైసీపీ దుష్ట పన్నాగం విఫలమైంది.

## రిసార్టుల్లో.. కార్యాలయ భవనాలెందుకు?

వైసీపీ చెప్పినట్టు విలాసవంతమైన భవనాలు పర్యాటకుల కోసమే అయితే.. వాటిలో భారీ కార్యాలయ భవనాలు నిర్మించాల్సిన అవసరమేంటి? అన్న ప్రశ్నలు ఉద్భవిస్తున్నాయి. కళింగ బ్లాక్‌లోని రెండు భవనాలను కేవలం కార్యాలయాల కోసమే నిర్మించారు. అలాగే, దీనిలో 300 నుంచి 500 మంది పట్టే భారీ సమావేశ మందిరముంది. 200 మందికి పైగా కూర్చునేందుకు వీలుగా హోం థియేటర్ ఏర్పాటు చేశారు. మొదటి అంతస్తులో 50నుంచి 100 మంది పట్టే సమావేశ మందిరాలు మరో మూడు నాలుగున్నాయి. వాటిలో అత్యాధునిక వ్యవస్థలన్నీ ఉన్నాయి. పర్యాటన భవనాల్లో ఇవన్నీ ఎందుకని ప్రశ్నిస్తున్నారు.

## అత్యంత రహస్యంగా సాగిన వ్యవహారం..

రుషికొండపై అత్యంత రహస్యంగా నిర్మాణాలు సాగించిన జగన్ ప్రభుత్వం... అధికారంలో ఉన్నన్నాళ్లూ అనుమతి లేకుండా అక్కడికి చీమనూ చొరబడనివ్వలేదు. ప్రతిపక్ష నాయకులు అక్కడికి వెళ్లేందుకు ప్రయత్నిస్తే వందల మంది పోలీసుల్ని మోహరించి అడ్డుకుంది. మాజీ మంత్రి, భీమిలి శాసనసభ్యుడు గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెదేపా నాయకుల బృందం, మీడియా ప్రతినిధుల్ని తీసుకుని ఆదివారం రుషికొండ భవనాల్ని సందర్శించడంతో మొత్తం రహస్యం బట్టబయలైంది.

## జగన్ నివాసం కోసమే ఆ ఏర్పాట్లు..

జగన్ కుటుంబం కోసమే నిర్మించిన మూడు భవనాలను -మిగతావాటితో సంబంధం లేకుండా నిర్మించారు. అనుమతి లేనిదే ఎవరూ లోపలికి ప్రవేశించలేని విధంగా బలమైన, భారీ ద్వారాలతో నిర్మించారు. ఆ భవనాల్లో ఒక్కో అంతస్తు వైశాల్యం 6వేల చదరపు అడుగులు. ఒక గదిలో ఉన్నలాంటి మంచం మరో గదిలో లేకుండా... 12 పడక గదుల్లో వేర్వేరు రకాల మంచాలు ఏర్పాటుచేశారు. గదులకు చుట్టూ ఆటోమేటిక్ అద్దాల తలుపులు, బయటి నుంచి ఎండ లోపలకు రాకుండా, ఆటోమేటిక్ కర్టెన్లు ఏర్పాటు చేశారు. ఆధునిక ఏర్పాట్లతోపాటు వంద అంగుళాల భారీ టీవీలు అమర్చారు. జగన్ కుటుంబం నివాసం కోసం నిర్మించిన మూడు విల్లాలు సముద్రానికి అభిముఖంగా ఉండటం గమనార్హం. ప్రభుత్వం మారి రుషికొండ రహస్యం బయటపడితే.. బాగోతాన్ని నడిపించిన ఐఏఎస్‌లు చిక్కుల్లో పడకుండా నిర్మాణం ప్రతి దశలోనూ కేబినెట్ అనుమతులు తీసుకోవడం జగన్ ప్రభుత్వ నేర నైజానికి పరాకాష్ఠ. మొత్తం డ్రామాలో ఐదారుగురు ఐఏఎస్ అధికారులు కీలకపాత్ర పోషించారు.

## పాపం అనుభవించక తప్పదు

అధికారంలోకి రాగానే -అనుమతులు లేవంటూ ప్రజల కోసం నిర్మించిన ప్రజావేదికను కూల్చేశారు జగన్. అలా మొదలై ఐదేళ్లపాటు సాగిన విధ్వంస పాలనలో.. రాష్ట్రం కోసమంటూ జగన్ ఏ ఒక్క నిర్మాణాన్నీ చేపట్టకుండానే గద్దె దిగిపోయారు. భారీ ఎత్తున ప్రజాధనం దుర్వినియోగం చేసి జగన్ పూర్తి చేసిన ఒకే ఒక్క నిర్మాణం -రుషికొండ భవంతులు. విశాఖ పర్యటనల్లో భాగంగా హెలికాప్టర్ నుంచి చూడటమే తప్ప, ఆ భవంతుల్లోకి జగన్ ఒక్కసారీ అడుగుపెట్టకుండానే గద్దె దిగిపోవాల్సి రావడం జగన్ చేసుకున్న దురదృష్టం. ప్రజాధనం భారీ దుర్వినియోగంపై కొత్త సర్కారు గట్టి చర్యలు తీసుకుంటే.. జగన్ పాపం పండినట్టేనని.. చేసిన తప్పుకు మూల్యం చెల్లించుకోక తప్పదని జనం









పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

# మహా పాపి!

చైనాలోని యాంగ్జీ నదిపై నిర్మించిన త్రీగోర్జెస్ డ్యామ్ -ప్రపంచంలోనే అతి పెద్ద ఆనకట్ట. భూమి తిరిగే వేగాన్ని తగ్గించినంత పెద్ద ఆనకట్ట అన్నది అంచనా. ఇదొక కేస్ స్టడీ! అంతకుమించిన కేస్ స్టడీ ఇప్పుడు నవ్యాంధ్రలో చోటు చేసుకుంది. అఖండ గోదావరిపై ఆంధ్ర రాష్ట్రంలో నిర్మిస్తోన్న పోలవరం ప్రాజెక్టును అస్తవ్యస్తం చేసిన జగన్. నవ్యాంధ్ర ప్రగతిని నిలువునా గోదాట్లో ముంచేసిన మహాపాపి. మూర్ఖుడిని పీఠమెక్కిస్తే.. ఆ రాజ్యమెంత భ్రష్టుపడుతుందో -జగన్ ఒక కేస్ స్టడీ! త్రీగోర్జెస్ ఆనకట్ట భూమి తిరిగే వేగాన్ని తగ్గిస్తే.. సర్వనాశనమైన పోలవరం ప్రాజెక్టు ఆంధ్ర రాష్ట్ర ప్రగతిని పాతికేళ్లు వెనక్కి తిప్పేసింది. ఈ చారిత్రక మానవ తప్పిదానికి కారణం -మూర్ఖశిఖామణి జగన్!

ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టాక -తొలి సోమవారమే పోలవరంవైపు పరుగులు తీశారు చంద్రబాబు. గద్దెనెక్కిన దగ్గర్నుంచీ ఈరోజు కోసమే ఎదురు చూస్తున్నంత ఉద్వేగం ఆయనలో. ఐదేళ్ల తరువాత మానస పుత్రికను నఖశిఖ పర్యంతం చూసుకుంటున్నట్టు -బాబు కళ్లు ఆర్ద్రతతో ఆనకట్ట వెంబడి పరుగులు తీశాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరమే తన జీవనాడి అన్నంతగా మమకారం పెంచుకున్న చంద్రబాబు -అస్తవ్యస్తమైన ప్రాజెక్టు పరిస్థితిని చూసి నిశ్చేష్టులయ్యారు. అధికారంలో ఉన్నంతకాలం స్పిల్‌వే, కాఫర్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్ అనే పదాలనే ప్రగతి మంత్రాలుగా ఉచ్ఛరించిన చంద్రబాబు -ఒక మూర్ఖుడి నిర్లక్ష్యానికి నిస్తేజంగా నిలిచిన పోలవరాన్ని చూసి ఎంతగా చలించిపోయారో -ఆవేదనతో గొంతు పూడుకుపోయిన గద్గద స్వరమే సాక్షి. ప్రవర్థమానంగా కనిపించాల్సిన ప్రాజెక్టు.. విగతజీవిలా కనిపించడంతో తట్టుకోవడం తండ్రి గుండెకు కష్టమైంది. తన చేతుల్లో ఎదిగిన, తన పర్యవేక్షణలో ఒదిగిన పోలవరానికి మళ్లీ ప్రాణమెలాపోయాలి? ఆ బృహత్తర కార్యాన్ని మళ్లీ ఎక్కడినుంచి మొదలుపెట్టాలి? విగతజీవిని తలపిస్తున్న ప్రాజెక్టును వికాస సాధనంగా ఎలా మలచాలి? ఆనకట్టను అణువణువూ పరిశీలించిన రెండుగంటల వ్యవధిలో ఆయన మస్తిష్కం వేనవేల ప్రశ్నలకు సమాధానాలు వెతుకుతూనే ఉంది. ఆత్మ విశ్వాసానికి ప్రతీక కావాల్సిన ప్రాజెక్టును ఛిద్రమైన దశలో చూసిన చంద్రబాబు మనసు తల్లడిల్లింది. ఈ పరిస్థితికి ఎవరిని నిందించాలో అర్థంకాని పరిస్థితిలో చంద్రబాబు అన్న మాటలు.. 'రాజకీయాల్లో ఉండదగని వ్యక్తి వచ్చి రాష్ట్రానికి శాపమయ్యాడు. వేల కోట్ల ప్రజాధనాన్ని వృథా చేసే ఎలాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉండకూడదో ఇదొక కేస్ స్టడీ'!!

సంక్షోభ నిర్వహణా సమయంలోనూ దిటవుగా ఆలోచించగలిగే దిట్టగా పేరుగాంచిన చంద్రబాబే ప్రాజెక్టును చూసి నిమిషాలపాటు అస్థిమితమయ్యారంటే.. డ్యామ్‌కు జగన్ చేసిన డామేజ్ ఎంత పెద్దదో అంచనా వేయడం కష్టం కాదు. వేలకోట్ల నష్టానికి సైద్ధాంతిక పరిష్కారం చూపించడమే మార్గనిర్దేశకుడు చంద్రబాబు ముందున్న పెను సవాలు. ఐదేళ్ల కాలంలో 72శాతం పనులు పూర్తి చేసిన చంద్రబాబే.. దెబ్బతిన్న డ్యామ్‌కు కాయకల్ప చికిత్స మొదలుపెట్టాలి. ఆ బృహత్కార్యంలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను పరిష్కరించడం అనుకున్నంత సులువు కాదని చంద్రబాబుకి తెలీంది కాదు. డ్యామ్‌వద్ద పడిన అగాధాలనే కాదు, నిధులు, పనుల మధ్య అగాధాలనూ పూడ్చుకుంటూ రావడం మహా యజ్ఞమే. ప్రాజెక్టుమీద జగన్ చూపించిన ఒక్క సీజన్ నిర్లక్ష్యం.. బాబు హయాంలో నిర్మితమైన స్పిల్ వే నిర్మాణం తప్ప.. మిగిలిన కట్టడాల భవితవ్యమంతా ప్రశ్నార్థకమైంది. చంద్రబాబు మాటల్లోనే చెప్పాలంటే 'మొదలు పెట్టిన చోటుకే మళ్ళీ వచ్చాం' అన్నట్టేవుంది పరిస్థితి. పోలవరం సవాళ్లను పరిష్కరించాలంటే.. అంతర్జాతీయస్థాయి నిపుణుల అవసరం అనివార్యమని కేంద్ర జలసంఘమే తేల్చేసింది. అలాంటి దశలో పరిస్థితిని చక్కదిద్దడం -ముఖ్యమంత్రి చంద్రబాబుకు కత్తిమీద సాము కాకపోదు. రాష్ట్ర జలవనరుల శాఖ, పోలవరం అధికారులు, కేంద్ర జలసంఘం, ఇతర కేంద్ర సంస్థలు, డ్యాం డిజైన్ రివ్యూ ప్యానెల్, అంతర్జాతీయ నిపుణులు సంయుక్తంగా కీలక నిర్ణయాలు తీసుకోవాలి. గతంలో నిర్మించిన డయాఫ్రం వాల్, ఎగువ, దిగువ కాఫర్ డ్యాంల భద్రతపై నీలినీడలు కమ్ముకున్న నేపథ్యంలో.. కొత్తగా నిర్మించాలనే ప్రతిపాదనలు సిద్ధంకావాలి. అందుకు ఎంత ఖర్చవుతుందో లెక్కలు తేలాలి. కాఫర్ డ్యాంలు, గ్యాప్ 1 ప్రధాన డ్యాంను కూడా మళ్లీ నిర్మించాలా? మరమ్మతులు సరిపోతాయా? అన్నది కీలకాంశమని ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు డ్యామేజ్ తీవ్రతను తెలియజేసేవే. జగన్ హయాంలో పోలవరం ఏస్థాయి విధ్వంసానికి గురైందో.. ఒక అహంభావి వల్ల రాష్ట్రం ఎంతగా నష్టపోయిందో లెక్కలు తేల్చాసిన సమయమిది. ఆ నష్టాల మీద చర్చ జరగాల్సిన సమయమూ ఇదే! 'ఒక్క ఛాన్స్' ఇచ్చినందుకే.. రాష్ట్రాన్ని పాతాళానికి నెట్టేసిన మహాపాపిని ఎలా శిక్షించాలన్నది కూటమికి బలమిచ్చిన రాష్ట్ర ప్రజలే నిర్ణయించాలి. సవాళ్లను అధిగమించడానికి ప్రజలే సహకరించాలి. 'పోలవారమే' రాష్ట్ర నినాదం కావాలి!!

## మాటకు మాట



**రుషికొండ నిర్మాణాలు జగన్‌కు చెందినవిగా టీడీపీ చూపిస్తోంది : మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్**



కామన్‌మేన్: జనం జాగ్రత్తపడకపోతే జగన్‌వే అనేవారు. బండారం బయటపడింది కనుక.. కొత్త డ్రామా మొదలైంది. గుడ్డు పగిలేలా తిన్నా.. కక్కుర్తి మానలేదు బాసూ..!

**గు.అ: జగన్‌ను బద్నాం చేస్తున్నారు..**

కా.మే: ఏమైనా వుంటే కద.. బద్నాం చేయడానికి.

**గు.అ: రాష్ట్రపతి, ప్రధాని, గవర్నర్.. ఎవరొచ్చినా ఉండేలా రుషికొండ నిర్మాణాలు చేపట్టాం.**

కా.మె: మీ బురదలోకి వాళ్లనెందుకు లాగుతావూ..

**గు.అ: రుషికొండపై కట్టిన భవనాల్లో జగన్ ఏమీ ఉండరు.**

కా.మె: ఆ ముక్క మొదలెట్టక ముందు చెప్పాలి...

**గు.అ: విశాఖను రాజధానిగా ప్రకటించాకే, ఐఏఎస్ అధికారుల కమిటీ ఇచ్చిన రిపోర్టుతో రుషికొండ భవనాలు నిర్మించారు.**

కా.మె: ఒట్టేసి ఒకమాట ఒట్టేయకుండా ఇంకోమాట చెప్పడు గుడ్డు'నాథం. ఎప్పుడైనా పచ్చి అబద్ధమే చెప్తాడు. కదు బాసూ..

**గు.అ: దమ్ముంటే మా ప్రభుత్వ అభివృద్ధిని చూపించండి.**

కా.మే: కొత్తగా చూపించేదేముంది? జనం చూసే వేశారు ఓటు!

# సవాళ్లమధ్య సారథ్యం!



వెలుగుబాటన నడిపే నాయకుడు చంద్రబాబేనని ప్రజలు విశ్వసించారు. ప్రజానమ్మకాన్ని నిలబెట్టే దిశలో చంద్రబాబూ ముందుకెళ్తున్నారు. సవాళ్లమధ్య సారధ్యం చేపట్టిన బాబు, ఆంధ్రుల భవితను భుజాలకెత్తుకున్నట్టే. జగన్ పాలనలో సర్వభ్రష్టమైన వ్యవస్థలను సరిదిద్దాలి. కుదేలైన ఆర్థిక వ్యవస్థకు పునర్జీవం కల్పించాలి. సంక్షేమం- అభివృద్ధి మధ్య సమతూకం సాధించాలి. యువతకి ఉపాధి కల్పించాలి. ఇలా, రానున్న ఐదేళ్లూ రాష్ట్ర పాలన నల్లేరుమీద నడక కానేకాదు. ఈ పరిస్థితిలో అనుభవం, దార్శనికత మెండుగావున్న చంద్రబాబు సమర్థతే ఇక్కడ కీలకం. గతంలోనూ సంక్షోభం నుంచి అవకాశాలు సృష్టించుకోవాలని చంద్రబాబు చెప్పడమే కాదు, ఆచరణలో నిరూపించారు. గత ఐదేళ్ల విధ్వంస పాలనతో భయపడిపోయిన ప్రజ -చంద్రబాబు విలువ, అవసరం గుర్తించి రాష్ట్ర భవిష్యత్ ఆయన చేతిలో పెట్టారు. ఆంధ్రను తీర్చిదిద్దేందుకు ప్రణాళికారచనలో ఉన్నారు చంద్రబాబు.

వ్యవస్థల ప్రక్షాళన, అమరావతి నిర్మాణం, సంక్షేమ పథకాల అమలుతోపాటు పెట్టుబడుల సాధన, పెద్దఎత్తున అభివృద్ధి చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. దేశంలో పెట్టుబడులు పెట్టేందుకు ఏయే విదేశీ సంస్థలు భారత్‌వైపు చూస్తున్నాయో తెలుసుకొని, వారితో మాట్లాడి రాష్ట్రానికి పెట్టుబడులు తేవాలన్నది చంద్రబాబు ఆలోచనగా కనిపిస్తుంది. పెట్టుబడులకు రాష్ట్రం అనువైనదన్న విశ్వాసం కల్పించడం ద్వారా పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించవచ్చని సీఎం చంద్రబాబు వ్యూహం. ముంబై, ఢిల్లీ కేంద్రంగా వెలువడే ఫైనాన్షియల్, బిజినెస్, ఇన్వెస్ట్‌మెంట్ జాతీయ వార్తా పత్రికలను కూడా ఉదయమే తన డ్యాష్‌బోర్డులో పెట్టాలని ఆయన అధికారులకు సూచించడమే అందుకు తార్కాణం.

**నీరుకొండ ప్రసాద్**

ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటున్న సవాళ్లు, సమస్యలు అన్నీ ఇన్నీ కావు. రాష్ట్ర విభజనతో జరిగిన నష్టం కంటే జగన్ విధ్వంస పాలనలోనే ఎక్కువ నష్టం జరిగింది. అపరిమిత సహజ వనరులు, పొడవైన సముద్రతీరం, ఖనిజ సంపద, జలవనరులు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు ఉన్నా, రాష్ట్రానికి నిధులే అసలు సమస్య. బాధ్యతలేని పాలకుడి కారణంగా అస్తవ్యస్తమైన ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం పెను సవాలే. ప్రజల మెప్పు పొందేలా ఈ సవాల్‌ను అధిగమించాల్సిన గురుతర బాధ్యత కూటమి ప్రభుత్వానిదే. ఉపాధి కల్పన, సంక్షేమ పథకాలకు నిధుల కేటాయింపు, సంక్షోభంలో వున్న వ్యవసాయరంగాన్ని కాపాడుకుంటూ, నిర్వీర్యమైన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి అభివృద్ధిని పరుగులు తీయించడం ప్రభుత్వానికి సవాలే.

పారిశ్రామికాభివృద్ధి సాధిస్తే ఉపాధి కల్పనా సామర్థ్యం పెంపునకు, సమతుల్య సమగ్రాభివృద్ధికి దోహద పడుతుంది. ఎన్నికల హామీల అమలు, రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు సమకూర్చుకోవడం అతి పెద్ద సమస్యగా పరిణమించింది. ఆర్థిక ఇబ్బందులతో అల్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ పరిస్థితి అగమ్యగోచరంగా మారిన తరుణంలో కేంద్రంలో ఏర్పడిన ఎన్డీయే ప్రభుత్వం సంకీర్ణ ధర్మాన్ని పాటించాలి. ప్రజల ఆకాంక్షలకి పట్టంగడుతూ ముందుకు సాగాలి. అంతేకాదు సమాఖ్య స్ఫూర్తికి పెద్దపీట వెయ్యాలి. సంకీర్ణ రాజనీతి ప్రదర్శిస్తేనే రాష్ట్రానికి క్షేమదాయకం.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి జీవన ప్రమాణాలు పెంచేలా పథకాల అమలుకు ఐదు సంతకాలు చేశారు చంద్రబాబు. ఎన్నికల సందర్భంగా నిరుద్యోగ యువతకిచ్చిన హామీ మేరకు 16,347 టీచర్ పోస్టుల భర్తీకి బాబు సంతకం చేశారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్టు రద్దు, సామాజిక భద్రతా పింఛన్ల పెంపు, నిరుపేదలకు పట్టెడన్నంపెట్టే అన్న క్యాంటీన్ల పునరుదరణ, నిరుద్యోగ యువత అభిరుచికి అనుగుణంగా వృత్తి నైపుణ్యంలో శిక్షణనిచ్చి వారి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చాలనే లక్ష్యంతో స్కిల్ సెన్సస్ దస్త్రాలపైనా ముఖ్యమంత్రి చంద్రబాబు సంతకాలు చెయ్యడం అభినందనీయం.

సామాజిక పింఛన్ మొత్తం రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచుతూ చంద్రబాబు సంతకం చేయడంతో అవ్వతాతలు, వితంతువులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వచ్చే నెల 1న పెంచిన సొమ్ము నాలుగు వేలు అందుకుంటామని సంబర పడుతున్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం ఆదర్శమైనదే కాకుండా అపూర్వమైనది కూడా. జీవన వ్యయం పెరిగిన పరిస్థితుల్లో వృద్ధ తల్లిదండ్రులను వారి పిల్లలు నేడు బాధ్యతగా కాకుండా భారంగా పరిగణిస్తూ వారిని ఇళ్ల నుండి గెంటివేస్తున్న సందర్భాలు ఎన్నో తారస పడుతున్నాయి. అందుకే వృద్ధుల ఉద్ధరణకు ఉద్భవించిన మహానాయకుడు సీఎం చంద్రబాబు. అనేకమంది వృద్ధులు నేడు ఎక్కువగా బీపీ, షుగర్‌లాంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతుంటారు. అలాంటి వారందరినీ ఎన్టీఆర్ భరోసా పథకం ఎంతో ఆదుకుంటుంది. అసంఖ్యాక అభాగ్యులకు ఆర్థికదన్ను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే చంద్రబాబు మహోన్నత ఆశయం. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా ప్రతి పేద కుటుంబం సురక్షితమైన, గౌరవప్రదమైన జీవితం గడుపుతూ వారికి భవిష్యత్‌పై భరోసా కల్పించడమే పథకం లక్ష్యం. 2014 ఎన్నికల ముందు చంద్రబాబు తన సుదీర్ఘ పాదయాత్రలో అన్ని వర్గాలవారు పడుతున్న బాధలు స్వయంగా చూసి తాను అధికారంలోకి వస్తే అభాగ్యులైన వారందరికీ రూ.200 నుంచి రూ.1,000కి పింఛను పెంచారు. వికలాంగులకు రూ.500నుండి రూ.1500కి పెంచి వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అన్నమాట ప్రకారం అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎన్టీఆర్ భరోసా పథకాన్ని అమలు చేసింది. తర్వాత 2019 జనవరి నుంచి ఈ పింఛన్ల పథకాన్ని రూ.1000 నుంచి రూ.2000లకు, వికలాంగులకు రూ.3000 పెంచుతూ నిర్ణయం తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. తెలుగుదేశం హయాంలో కొత్తగా 19 లక్షలకు పైగా పెన్షన్లు మంజూరు చేయగా, జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పెన్షన్‌దారులకు వయోపరిమితి 60 ఏళ్ళకు తగ్గించినప్పటికీ 10 లక్షలు మాత్రమే కొత్తగా అందించారు. సామాజిక పింఛన్లలో పెద్దఎత్తున కోత పెట్టి దాదాపు 6 లక్షల మంది పెన్షన్లు తొలగించి వారికి ఆదరువు దూరం చేసారు. ఏదేమైనా రాష్ట్ర విభజన అనంతరం కూడా కర్తవ్య పాలనచేసి శిథిలమైన నవ్యాంధ్రను శిఖరాగ్రానికి చేర్చిన చంద్రబాబు, ఇప్పుడు కూడా సంక్షోభాలకు, సవాళ్ళకూ సమాధానం చెప్పగల ఆయన.. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత భవితకు ఐ.టి రంగంలో అద్భుతాలు సాధించగలరని నమ్ముతున్నారు. గతంలో హైదరాబాద్‌లో ఐ.టిని అభివృద్ధి చేసిన బ్రాండ్ చంద్రబాబుదే. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోనూ ఐ.టి రంగాన్ని అభివృద్ధి చేస్తారని నిరుద్యోగులంతా ఆశపడుతున్నారు. హైదరాబాద్ తరహాలోనో, బెంగళూరు తరహాలోనో మరో ఐటి కేంద్రం అభివృద్ధి చెయ్యడానికి సీయం చంద్రబాబు, ఐ.టి మంత్రిగా లోకేష్ వినూత్న పద్ధతులను ఆవిష్కరించనున్నారు. ■

వృద్ధుల ఉద్ధరణకు ఉద్భవించిన మహానాయకుడు సీఎం చంద్రబాబు. అనేకమంది వృద్ధులు నేడు ఎక్కువగా బీపీ, షుగర్‌లాంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతుంటారు. అలాంటి వారందరినీ ఎన్టీఆర్ భరోసా పథకం ఎంతో ఆదుకుంటుంది. అసంఖ్యాక అభాగ్యులకు ఆర్థికదన్ను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే చంద్రబాబు మహోన్నత ఆశయం. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా ప్రతి పేద కుటుంబం సురక్షితమైన, గౌరవప్రదమైన జీవితం గడుపుతూ వారికి భవిష్యత్‌పై భరోసా కల్పించడమే పథకం లక్ష్యం.
రాష్ట్ర విభజన అనంతరం కూడా కర్తవ్య పాలనచేసి శిథిలమైన నవ్యాంధ్రను శిఖరాగ్రానికి చేర్చిన చంద్రబాబు, ఇప్పుడు కూడా సంక్షోభాలకు, సవాళ్ళకూ సమాధానం చెప్పగల ఆయన.. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత భవితకు ఐ.టి రంగంలో అద్భుతాలు సాధించగలరని నమ్ముతున్నారు.

# పోలవరం ప్రాజెక్ట్‌ను పరిశీలించిన చంద్రబాబు

## అధికారులతో సమీక్ష ◆ జరిగిన నష్టంపై ఆరా











పోలవరం, చైతన్యరథం: ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత నారా చంద్రబాబు నాయుడు మొదటి క్షేత్రస్థాయి పర్యటనగా పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శించారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో అక్కడకు వెళ్లిన చంద్రబాబుకు అధికారులు స్వాగతం పలికారు. మొదటిగా ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఛాయాచిత్ర ప్రదర్శనను వీక్షించారు. ఆ తర్వాత 22, 23 గేట్ల నుండి ప్రాజెక్ట్‌ను పరిశీలించారు. 26వ గేటు వద్ద ఆగి అక్కడి పని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ ఎడమ గేటు వద్ద కుంగిన గైడ్‌బండ్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఆ తర్వాత గ్యాప్ 3 ప్రాంతం గురించి కూడా అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత ఎగుర కాఫర్ డ్యాం ప్రాంతాన్ని పరిశీలించారు. పోలవరం కుడి కాల్వను ఎక్కడి వరకు పొడగించవచ్చునని అడిగారు. నీటిని గరిష్టంగా ఉపయోగించుకోవాలని, కుడి కాల్వను వైకుంఠపురం వరకు పొడగించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఆ తర్వాత సాగునీటి రంగం, పోలవరం ప్రాజెక్ట్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమీక్షలో అధికారులను సీఎం చంద్రబాబు లోతుగా ప్రశ్నిం చారు. డయాఫ్రమ్ వాల్ విషయంలో జరిగిన నష్టంపై వివ రాలు అడిగి తెలుసుకున్నారు. దీని మరమ్మత్తుకు ఎంత ఖర్చు అవుతుందని ఆరా తీశారు. కొత్తది నిర్మిస్తే ఎంతవు తుందని అడిగారు. రిపేర్లు మొత్తం చేయడానికి ఎన్ని సీజన్ల సమయం పడుతుందని అడిగారు. అధికారుల నుండి వివరణాత్మకంగా అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు.






# ఇది సిక్కోలు ప్రజల విజయం

- అభినందన సభలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు
- రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా చేస్తాం: అచ్చెన్నాయుడు



శ్రీకాకుళం: తనకు కేంద్ర మంత్రి పదవి దక్కటం శ్రీకాకుళం జిల్లా ప్రజల విజయమని కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులుగా బాధ్యతలు చేపట్టిన కింజరాపు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడులకు శ్రీకాకుళంలోని ఎన్టీఆర్ స్టేడియంలో సోమవారం ఆత్మీయ అభినందన సభ జరిగింది. శ్రీకాకుళం జిల్లా ఎమ్మెల్యేలు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్న ఈ సమావేశంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ సిక్కోలు ప్రజల కల నిజమైందన్నారు. సిక్కోలు ప్రజల్లానే మోదీ, చంద్రబాబు తనపై దృష్టి పెట్టారని, చిన్న వయస్సులోనే కేంద్ర మంత్రిగా అవకాశం ఇచ్చారని ప్రస్తావించారు. ఇది సిక్కోలు ప్రజల విజయమని వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి అయినా నా స్వభావం మారదు. కష్టం, నష్టంలో సిక్కోలు ప్రజలు నాకు అండగా ఉన్నారు. మంత్రి పదవిని ఉపయోగించుకొని జిల్లా సమస్యలు పరిష్కరిస్తాను. జిల్లా రాత మారాలి. 5 సంవత్సరాలు కష్టపడి అభివృద్ధి చేస్తాను. 10 సంవత్సరాల తన కష్టాన్ని చూసి మంత్రి పదవి ఇచ్చారని, రాష్ట్రానికి ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తానని రామ్మోహన్ నాయుడు చెప్పారు. నిప్పులాంటి మనిషి చంద్రబాబుని జైల్లో పెట్టారు. చిత్ర హింసలు పెట్టిన వారిని బ్రహ్మ దేవుడు కూడా రక్షించలేడన్నారు.

### గాలికి పుట్టిన పార్టీలు గాలికే పోతాయి: అచ్చెన్నాయుడు

ఇక ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. దుర్మార్గమైన వ్యక్తి రాష్ట్రాన్ని పాలించాడని జగన్‌పై మండిపడ్డారు. గాలికి పుట్టిన పార్టీలు గాలికే పోతాయి. రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారు. మళ్లీ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి గాడిలో పెట్టి అగ్రగామిగా తయారు చేస్తాం. మాది డబుల్ ఇంజిన్ ప్రభుత్వం. నన్ను గెలిపించిన జిల్లా ప్రజలకి జన్మాంతం సేవ చేసుకుంటా. జిల్లా రైతాంగం ఇబ్బందులు తొలగిస్తా. నా సత్తా చూసి మంత్రి శాఖ ఇచ్చారు. అభివృద్ధి చేసి చూపిసానని అచ్చెన్నాయుడు అన్నారు.

### ఘనస్వాగతం

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడులకు విశాఖలో ఘన స్వాగతం లభించింది. వీరిద్దరు సోమవారం ఉదయం విశాఖ విమానాశ్రయానికి చేరుకోగా స్వాగతం పలికేందుకు పెద్ద సంఖ్యలో తెదేపా కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. వీరిని నియంత్రించలేక పోలీసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అనంతరం ఎయిర్పోర్ట్ నుంచి శ్రీకాకుళానికి 200 కార్లు, 350 బైకులతో భారీ ర్యాలీగా చేరుకున్నారు.

## తెల్లరేషన్ కార్డుదారులకు కందిపప్పు, పంచదార

అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం తెల్లరేషన్ కార్డుదారులకు బియ్యంతోపాటు పంచదార, కందిపప్పును సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టింది. గతంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం పేదలకు కందిపప్పు పంపిణీని నిలిపివేసింది. దీంతో బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కూటమి అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఈనెల 12న ముఖ్యమంత్రిగా నారా



చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రంలోని రేషన్ షాపుల ద్వారా కందిపప్పు పంపిణీ చేయడం లేదన్న విషయం ఆయన దృష్టికి వెళ్లింది. సత్వరమే సరఫరా చేయాలని ఆదేశించడంతో పౌరసరఫరాల శాఖ అధికారులు కదిలారు. రాష్ట్రస్థాయిలో కందిపప్పును కొనుగోలు చేసి ఎంఎల్ఎస్ పాయింట్లకు పంపించారు. ఈనెల 20 నుంచి రేషన్ షాపులకు బియ్యం, కందిపప్పు, ఆయిల్ ప్యాకెట్లు, పంచదారను సరఫరా చేయాల్సి ఉంది. దీంతో పౌరసరఫరాల శాఖ అధికారులు శనివారం ఒంగోలులోని వ్యవసాయ మార్కెట్లో ఉన్న ఎంఎల్ఎస్ పాయింట్లోకి వచ్చిన చక్కెర, కందిపప్పు నాణ్యతతోపాటు అక్కడికి చేరిన ప్యాకెట్లను తూకం వేసి పరిశీలించారు. వచ్చే నెల 1 నుంచి వీటిని పంపిణీ చేయనున్నారు.

## రుషికొండ మాయామహల్‌కు పెట్టిన రూ.500 కోట్లతో..

# 25 వేల మంది పేదలకు ఇళ్లొచ్చేవి

- జగన్ రెడ్డికి పేదలంటే అసహ్యం
- ఇది గ్రహించే జనం 11 సీట్లిచ్చారు
- జగన్‌రెడ్డి రాజకీయాలకు పనికిరాడు
- ధ్వజమెత్తిన టీడీపీ నేత వర్ల రామయ్య



అమరావతి (చైతన్యరథం): అధికార మాయలో ఉన్న జగన్‌రెడ్డి అధికారం శాశ్వతం అనుకుని, తాను తన భార్య అప్పుడప్పుడు నివసించడానికి ప్రజల సొమ్ము రూ.500కోట్లు వెచ్చించి విశాఖలో రుషికొండ కు గుండు కొట్టి మాయా మహల్‌ను నిర్మించుకున్నా డని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. అ క్రమంలో రాష్ట్రంలో పేదలు ఇళ్లు లేక అల్లాడుతున్నా జగన్‌రెడ్డి మాత్రం తన కుటుంబం ఉండేందుకు అత్యంత విలాసవంత మైన భవనాలను రూ.500 కోట్ల ప్రజాధనంతో నిర్మించుకోవటం సిగ్గుచేటన్నారు. జగన్‌రెడ్డి పెదవులపై మాత్రమే పేదల మాట.. మనసులో సిరుల మూట.. నడిచేది ధనవంతు ల బాట అని ఈ మాయామహల్ ను చూస్తే స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం జరిగిన మీడియా సమా వేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ దేశంలోనే కాదు.. ప్రపంచంలో సైతం ఏ నాయకుడు కూడా తన నివాసానికి ప్రజా ధనం వెచ్చించి, ఇంత విలాసవంత మైన భవనం నిర్మించుకోలేదన్నారు. భారత పార్లమెంట్ నిర్మాణానికి రూ.700 కోట్లు ఖర్చయితే జగన్ రెడ్డి మాయామహల్‌కు రూ.500 కోట్లు ఖర్చు చేశారంటే ఏమనుకోవాలి. పర్యాటక రిసార్టుల పేరుతో ఆ భవనా లు నిర్మించారని, అయితే అప్పటి పర్యాటకశాఖ మంత్రి రోజాకి ఆ భవనాలు దేనికోసం కడుతున్నారో కూడా తెలియదు. అధికారం పోతుందని తెలిసి తూతూ మంత్రంగా ప్రారంభించి చుట్టా కంచే వేశారని వర్ల రామయ్య అన్నారు.

### కీలెరిగి వాత పెట్టిన జనం

జగన్ రెడ్డి వృథా చేసిన ఆ రూ. 500 కోట్లతో 25 వేల మంది పేదలకు ఇళ్లు నిర్మించవచ్చు. జగన్ రెడ్డి ఏ రకంగా చూసినా పేదల మనిషి కాదు. మదించిన ధనవంతుడు. రాష్ట్ర ప్రజలు ఇది గ్రహించే జగన్ రెడ్డికి 11 సీట్లు మాత్రమే ఇచ్చారు. జగన్ రెడ్డి పేదవాడి పక్షం కాదు. ధనవంతుడి పక్షమని తెలుసుకుని సరైన వాత పెట్టారు. రుషికొండ భవంతిలోని ఒక్కో బాత్ టబ్‌కు రూ. 45 లక్షలు ఖర్చు పెట్టారు. ఆ డబ్బు ఎవరికైనా ఇస్తే మంచి ఇల్లు కట్టుకోవచ్చు. అందుకే పేద ప్రజలు జగన్ రెడ్డిని అసహ్యించుకుని కీలెరిగి వాత పెట్టారు. పేదలు తిండి లేక కడుపు కాలి అల్లాడుతుంటే ఈజిప్టు మార్బుల్స్‌తో మాయా మహల్ కడతారా? 7 స్టార్ హోటల్స్‌లో కూడా లేనంత విశాలమైన కారిడార్.. రుషికొండ మాయా మహల్‌లో ఉందంటే జగన్ రెడ్డి ఏవిధంగా ప్రజల సొమ్మును దుర్వినియోగం చేశాడో అర్థం చేసుకోవచ్చు. స్నానం చేసే టబ్ వద్ద ఏర్పాటు చేసిన ట్యాప్‌ల ఖర్చుతో పేదోడు ఇల్లే కట్టుకొవచ్చు. రాష్ట్రపతి, ప్రధాని కోసం అని కొత్త నాటకం ఆడుతూ వైసీపీ నేతలు నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారు. విదేశాల్లో కూడా ఇలాంటి భవనాలు చాలా అరుదుగా ఉంటాయి. జగన్ రెడ్డి పేదలకు దూరంగా ఉండే వ్యక్తి, పేదలను అసహ్యించుకునే వ్యక్తి. ఇదంతా చూస్తే జగన్ రెడ్డి రాజకీయాలకు అసలు పనికి రాడని తేలిపోయింది. జగన్ రెడ్డి దంపతుల ఆశలను రాష్ట్రంలోని పేద ప్రజలే అడియాశలు చేశారు. పేదలను కించపరిచిన ఏ పార్టీ అధికారంలోకి రాదని వర్ల రామయ్య అన్నారు.

## టిడ్కో గృహాల లబ్ధిదారులకు త్వరలోనే మంచిరోజులు

### ఈవూరివారిపాలెంలో విజయోత్సవ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్య రథం):రాష్ట్రానికి పట్టిన ఐదేళ్ల వైకాపా గ్రహణం పోయి ప్రజాప్రభుత్వం కొలువుదీరిన నేపథ్యంలో వేలాదిమంది టిడ్కో గృహాల లబ్ధిదారులకు త్వరలోనే మంచిరోజులు రానున్నాయన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేపట్టిన 3 లక్షలకు పైగా టిడ్కో ఇళ్లలో లక్షన్నర 2019కే 90శాతం వరకు పూర్తయినా మిగిలిన చిన్నచిన్న పనులు కూడా పూర్తిచేయకుండా ఆ లబ్ధిదారులను క్షోభపెట్టిన దుర్మార్గుడు జగన్ అని దుయ్యబట్టారాయన. అంతేగాక అధికారం లోకి రాగానే ఏకంగా 51వేల ఇళ్ల కేటాయింపులు కూడా రద్దు చేసి కక్ష సాధింపులకు పాల్పడ్డారని... ఆ తప్పులన్నింటినీ ఇప్పుడు సరి చేయాల్సిన సమయం వచ్చిందన్నారు ప్రత్తిపాటి. సోమవారం రాత్రి చిలకలూరిపేట మండలం ఈవూరివారిపాలెంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆ కార్యక్రమంలో స్థానిక ప్రజలంతా పూలవర్షం కురిపించి నీరాజనాలు పట్టారు. నాయకులు, అభిమానులు శాలువాలు, పూల మాలలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రత్తిపాటి చిలకలూరిపేట చరిత్రలో ఎన్నడూలేనంత మెజార్టీ ఇచ్చి తనను గెలిపించిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. తనకు తిరుగులేని విజయాన్ని అందించిన చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలకు అన్నివిధాలా అండగా ఉంటానన్నారు. ఐదేళ్లుగా కష్టపడిన కార్యకర్తలకు పార్టీ పరంగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. చంద్రబాబు సహకారంతో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుతో కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. మరీ ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలో చివరి దశలో ఆగి పోయిన టిడ్కో ఇళ్లు మొత్తం పూర్తి చేస్తామని, అన్నివసతులతో వాటిని లబ్ధిదారులకు అందిస్తామని స్పష్టం చేశారు. రానున్న అయిదేళ్లు కూడా పట్టణ, గ్రామీణ రెండు ప్రాంతాల్లో గృహనిర్మాణ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు ప్రత్తిపాటి పుల్లారావు.

చైతన్యరథం

## తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్‌కు
# సీఎం చంద్రబాబు అభినందనలు




అమరావతి (చైతన్యరథం): వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి అనేక పోరాటాలు చేయాల్సి వచ్చిందని.... ఈ పోరాటంలో పార్టీ లీగల్ సెల్ చేసిన కృషి ప్రశంసనీయమని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వమే దారుణాలకు పాల్పడడం, రౌడీయిజం చేయడం అనేది వైసీపీ హయాంలోనే చూశామన్నారు. ఉండవల్లి నివాసంలో టీడీపీ లీగల్ సెల్ సభ్యులతో చంద్రబాబు నాయుడు సోమవారం సమావేశమయ్యారు. నాలుగవసారి సీఎం అయిన చంద్రబాబు నాయుడుకు లీగల్ సెల్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....5 ఏళ్లలో వైసీపీ అరాచకాలను ఎదుర్కొన్న కార్యకర్తలపై కేసులు పెట్టి అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టారు.. ఆ అక్రమ కేసులపై టీడీపీ లీగల్ సెల్ బ్రహ్మాండంగా పని చేసిందన్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా అన్ని వేళలా లీగల్ సెల్ తరపున కార్యకర్తలకు అండగా ఉన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా పార్టీతో ఉండేది కార్యకర్తలే తప్ప అధికారులు కాదు. వారిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.





# పవన్‌కు ఛాంబర్ కేటాయింపు

- రెండో బ్లాక్‌లోని మొదటి అంతస్తులో 212 నెంబర్ గది
- జనసేన మంత్రులు నాదెండ్ల, దుర్గేష్‌కూ అదే అంతస్తులో
- పక్కపక్కనే పవన్, నాదెండ్ల, దుర్గేష్ ఛాంబర్లు
- రేపు మంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్న పవన్ కల్యాణ్

అమరావతి: సచివాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ఛాంబర్ కేటాయించారు. రెండోబ్లాక్‌లోని మొదటి అంతస్తులో 212 గదిని ఆయన కోసం సిద్ధం చేస్తున్నారు. జనసేన మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్‌కు కూడా అదే అంతస్తులో ఛాంబర్లు కేటాయించారు. ఈ ముగ్గురు పక్కపక్క గదుల్లోనే తమ విధులు నిర్వర్తించనున్నారు. ఇక ప్రస్తుతం ఆయా ఛాంబర్లలో ఫర్నిచర్, ఇతర సామగ్రిని అధికారులు సమకూర్చే పనిలో ఉన్నారు.కాగా, ఈ నెల 19న మంత్రిగా పవన్‌కల్యాణ్ బాధ్యతలు స్వీకరించనున్నారు.

కాగా, చంద్రబాబు మంత్రివర్గంలో పవన్ కల్యాణ్‌కు డిప్యూటీ సీఎం పదవితో పాటు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను కేటాయించారు. నాదెండ్ల మనోహర్‌ను ఆహారం, పౌరసరఫరాల శాఖ మంత్రిగా నియమించారు. నిడదవోలు ఎమ్మెల్యే కందుల దుర్గేష్‌కు పర్యాటకం, సినిమాటోగ్రఫీ, సాంస్కృతిక శాఖ దక్కింది.

# గత ఐదేళ్ల లెక్కలు తేల్చాలి: పయ్యావుల



అనంతపురం: గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆర్థికశాఖలో జరిగిన లెక్కలు తేల్చాల్సి ఉందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. మొత్తం గందరగోళంగా మారిన ఆర్థికశాఖలో జరిగిన తప్పులను తేల్చాల్సి ఉందన్నారు. అనంతపురంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనంతపురం జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. తాను రాష్ట్రానికి మంత్రిని అయినా.. అనంతపురం జిల్లాకు కూలీనేనని తెలిపారు. తాగు, సాగునీటి కోసం జరిగిన పోరాటాల మధ్య తాను పెరిగానని చెప్పారు. జిల్లా ప్రజలు చూపిస్తున్న అభిమానాన్ని ఎప్పటికీ మరువలేనని అన్నారు. జిల్లా రైతాంగాన్ని ఆదుకునేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మాటిచ్చారు. జిల్లా ప్రజల నమ్మకానికి మించి పని చేస్తానని అన్నారు. ఆర్థిక మంత్రిగా అత్యంత బరువు బాధ్యతలు మోయాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వ ఖజానాకు సంబంధించి ఇంతవరకు లెక్కలు చూడలేదని అన్నారు. లెక్కలు చూస్తే అన్ని విషయాలు తెలుస్తాయని చెప్పారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏం జరిగిందో లెక్కలు చూడాల్సిన అవసరముందని అన్నారు. రాష్ట్రాన్ని బాగు చేయాలి.. అభివృద్ధి పరుగులు పెట్టిందాలని కోరారు. ఇదే ఆశయంతో మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానని మంత్రి పయ్యావుల కేశవ్ హామీ ఇచ్చారు.

# డెలావేర్‌లో కూటమి గెలుపు పట్ల ఎన్‌ఆర్‌ఐల వేడుకలు

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ ఘన విజయం సాధించడంతో పాటు రాష్ట్రానికి తిరిగి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు నాలుగోసారి ప్రమాణస్వీకారం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ... అమెరికాలోని డెలావేర్ నగరంలో ఎన్‌ఆర్‌ఐ టీడీపీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. టీడీపీ కూటమి గెలుపును తమ గెలుపుగా భావిస్తూ వారు సంతోషం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడంతో మిఠాయిలు పంచుకుని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్‌ఆర్‌ఐలు పాల్గొన్నారు.



## బాధ్యతలు స్వీకరించిన
# మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



- ఐటీడీఏ, ఐసీడీఎస్‌లను ప్రక్షాళన చేస్తామని వెల్లడి
- అంగన్వాడీల సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని స్పష్టీకరణ

అమరావతి: మహిళా, శిశు సంక్షేమం, గిరిజన వ్యవహారాల మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సోమవారం ఏపీ సచివాలయంలోని తన ఛాంబర్లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్‌ఎంలను నియమిస్తున్నామని తెలిపారు. గిరిజన పాఠశాల్లో డ్రాప్ అవుట్లను నివారిస్తామని చెప్పారు. ఐటీడీఏ, ఐసీడీఎస్‌లను ప్రక్షాళన చేస్తున్నామని వివరించారు. అంగన్వాడీల సమస్యలు ఒక్కొక్కటీగా పరిష్కరిస్తామని వెల్లడించారు.

### ఉన్నతాధికారుల నిర్లక్ష్యం

మంత్రి బాధ్యతల స్వీకరణలో సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లుగా కనిపించింది. బాధ్యతల స్వీకరణకు మహిళా శిశు సంక్షేమశాఖ నుంచి ఒక్క అధికారి కూడా హాజరు కాలేదు. ఆ శాఖ ముఖ్య కార్యదర్శి సైతం రాకపోవడంతో మంత్రి సంధ్యారాణి అవాక్కయ్యారు. తాము రావడం లేదని ఆ శాఖ తరపున ప్రతినిధిని పంపుతున్నట్లు కూడా ఉన్నతాధికారులు సమాచారం ఇవ్వలేదు. వీరి వైఖరితో మంత్రి నివ్వెరపోయారు. ఒక్క గిరిజన సంక్షేమ శాఖ నుంచి ఆశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, మురళి, తదితర ఉన్నతాధికారులు,కొంతమంది జిల్లా అధికారులు మాత్రమే హాజరయ్యారు. సమాచారలోపం వల్లే రాలేకపోయారని ఆ శాఖ అధికారులు అంటున్నారు. ఒంటిగంటకు మంత్రి బాధ్యతలు స్వీకరిస్తారని ఉదయం 10.30 గంటలకు మీడియాకు సమాచార పౌరసంబంధాల శాఖ సమాచారం ఇచ్చింది. మంత్రుల బాధ్యతల స్వీకరణపై జీఏడీ, ఐ అండ్ పీఆర్‌ల మధ్య సమన్వయం కొరవడిందని సంబంధిత శాఖ ఉద్యోగులు చెబుతున్నారు.





# జగన్‌పై ప్రేమ ఉంటే ఉద్యోగాలు వదిలేయాలి

## వైసీపీతో అంటకాగుతున్న పోలీసు అధికారులకు హోంమంత్రి అనిత హెచ్చరిక

- అలాంటివారు పద్ధతి మార్చుకోవాలి
- గంజాయిపై టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు
- శాంతి,భద్రతలపై రాజీ ఉండదు
- సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న మంత్రి



విశాఖపట్నం: ఏపీ హోం మంత్రి, టీడీపీ ఫైర్ బ్రాండ్ మహిళా నేత వంగలపూడి అనిత సోమవారం సింహాద్రి అప్పన్నను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ కొందరు పోలీసులు గతంలో వైసీపీ ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరించారని మండిపడ్డారు. వారిలో ఇంకా వైసీపీ రక్తం ప్రవహిస్తున్నట్లుందని వ్యంగ్యం ప్రదర్శించారు. వారికి జగన్‌పై ఇంకా ప్రేమ ఉంటే... ఉద్యోగాలు వదిలేసి ఆ పార్టీ కోసం పనిచేసుకోవాలని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వైసీపీ మూలాలున్న పోలీసులు తప్పుకోవాలి, లేదంటే పద్ధతి మార్చుకోవాలన్నారు. ఎవరి మీదా కక్ష సాధించబోం. తప్పు చేసిన వారి మీద చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శాంతిభద్రతల విషయంలో ఎక్కడ తప్పు జరిగినా బాధ్యులను వదిలేది లేదన్నారు. సింహాచలం దేవస్థానం భూములు ఒక్క గజం కూడా అన్యాక్రాంతం కానివ్వబోనని తెలిపారు. అంతకు ముందు, సింహాచలం ఆలయంలో హోం మంత్రి అనితకు ప్రోటోకాల్ అనుసరించి పూర్ణకుంభ స్వాగతం లభించింది. ఆలయ గర్భగుడిలో ఆమె ప్రత్యేక పూజలు చేశారు.

### గంజాయిపై టాస్క్‌ఫోర్స్

రాష్ట్రంలో గంజాయి మాఫియా విచ్చలవిడిగా పెరిగి పోయిందని, మాజీ సీఎం జగన్ గంజాయిని కట్టడి చేయడానికి కనీసం ఒక్క సమీక్ష కూడా నిర్వహించ లేదని మంత్రి అనిత మండిపడ్డారు. విశాఖను పరిపాల నా రాజధానిగా చేస్తామని చెప్పిన జగన్.. గంజాయి రాజధానిగా మార్చారని విమర్శలు గుప్పించారు. వైసీపీ నాయకులు కూడా గంజాయిని అమ్ముకుంటున్నార న్నారు. గంజాయి మాఫియాపై ఉక్కుపాదం మోపు తామని హెచ్చరించారు. గంజాయిని అరికట్టడానికి టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. రాత్రి 8 గంటల తరువాత చీకట్లో గుంపులు గుంపు లుగా ఉన్న వారిపై పోలీసుల చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. గంజాయి తీసుకున్న వారికి సంబంధిం చిన సమాచారం ఇస్తే పారితోషికం ప్రకటిస్తామని ప్రకటించారు. గడిచిన 5 సంవత్సరాల్లో పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, పోలీసులకు ఏ అలవెన్స్‌లు ఇవ్వలేదని విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఈవ్‌టీజింగ్‌పైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో కనీసం పోలీస్ అకాడమీని కూడా ఏర్పాటు చెయ్యలేదని, పోలీస్ వ్యవస్థకు వచ్చిన నిధులను పక్కదోవ పట్టించారని విమర్శించారు. తాము వైసీపీ వాళ్లపై దాడి చెయ్యాలనుకుంటే ఎప్పుడో చేసేవాళ్లమని, కానీ తాము కక్ష సాధింపు చర్యలకు పాల్పడబోమని చెప్పారు. లేని దిశ చట్టం కింద ఏర్పాటైన దిశ పోలీస్ స్టేషన్‌ను మహిళా పోలీస్ స్టేషన్‌గా మార్చుతామని తెలిపారు.

## చంద్రబాబు చెప్పారని సంయమనం పాటిస్తున్నాం

### రిషికొండ చిత్రాలు ఇంకా చాలా ఉన్నాయి: లోకేష్

మంగళగిరి: రుషికొండ లీలలు చాలానే ఉన్నాయని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అన్నారు. రుషికొండ మహల్‌కు సంబంధించి ఇంకా అనేక ఫొటోలు రావాల్సి ఉందని చెప్పారు. త్వరలోనే వాటిని కూడా బయట పెడతామని తెలిపారు. మంగళగిరిలో సోమవారం లోకేష్ మాట్లాడుతూ కృష్ణా నది పక్కన కట్టిన ప్రజా వేదికను నిబంధనలు పాటించలేదని చెబుతూ కూల్చివేశా రని.. మరి విశాఖలో సాగర తీరంలో కొండ మొత్తాన్నీ తొలిచేసి ప్యాలెస్ ఎలా కట్టారని.. దీనిని ఏ నిబంధనలు పాటించారని లోకేష్ ప్రశ్నించారు. అన్నింటినీ చంద్రబాబు వెలికితీస్తారని చెప్పారు. ఇక, టీడీపీ నేతలపైనే వైసీపీ నాయకులు దాడులుచేసి హత్యలు చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత.. తమ పార్టీ నాయకులు ముగ్గురు హత్యకు గురయ్యారన్నారు. తాము తలుచుకుంటే వైసీపీ నాయకులకు ఇబ్బందులు తప్పవని, కానీ, చంద్రబాబు దూరదృష్టితో తమను కట్టడి చేస్తున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు పెద్ద పీట వేయాలన్న ఉద్దేశంతో చంద్రబాబు వ్యవహరిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో గంజాయి బ్యాచ్‌ను ఉక్కుపాదంతో అణిచేస్తా మన్నారు. త్వరలోనే దీనిపై ఒక ప్రకటన చేస్తామని లోకేష్ తెలిపారు.

## రారెత్తిస్తున టమాటా!

*- మదనపల్లె మార్కెట్‌లో కిలో రూ.80*

మదనపల్లె: మదనపల్లె వ్యవసాయ మార్కెట్లో సోమవారం కిలో టమాటా ధర అత్యధికంగా రూ.80 పలికింది. బక్రీద్ సందర్భంగా మార్కెటుకు రైతులు తక్కువ సరకును తీసుకొచ్చారు. గత వారం రోజులుగా ఇక్కడ ధర అత్యల్పంగా కిలో రూ.41 నుంచి అత్యధికంగా రూ.64 ఉంది. సోమవారం మాత్రం ఏ గ్రేడ్ కిలో రూ.69 నుంచి రూ.80 వరకు, బీ గ్రేడ్ రూ.50 నుంచి రూ.68 వరకు ధర పలికింది.

ఇతర రాష్ట్రాల్లోని మార్కెట్ల పరిధిలో సరకు తగ్గడంతో పాటు, దేశవ్యాప్తంగా అక్కడక్కడ వర్షాలు కురుస్తుండటంతో ఆయా ప్రాంతాల్లో టమాటా దిగుబడి తగ్గింది. దీంతో నాణ్యమైన సరకు మార్కెటుకు రావడం లేదు. ఈ పరిస్థితులు ధరల పెరుగుదలపై ప్రభావం చూపుతున్నాయి. అందుకే మదనపల్లె మార్కెటుకు డిమాండ్ పెరుగుతోందని అధికారులు చెబుతున్నారు. మార్కెటుకు రోజూ 600 టన్నుల నుంచి 750 టన్నుల మేరకు సరకును రైతులు తీసుకొస్తున్నారు. సోమవారం బక్రీద్ కావడంతో మార్కెటుకు ఎగుమతికి అవసరమైన దాని కంటే తక్కువగా వచ్చింది. మదనపల్లె చుట్టుపక్కల ప్రాంతాల్లోని గ్రామాల నుంచి కేవలం 396 టన్నులు టమాటాలు మాత్రమే తీసుకొచ్చారు. దీంతో కిలో ధర రూ.80కి చేరుకుంది. రైతుల నుంచి వ్యాపారులు సగటున 25 కిలోల బుట్ట ధర రూ.1600 నుంచి రూ.1900కు కొనుగోలు చేసి బయటి మార్కెట్లకు ఎగుమతి చేశారు.

# ఏపీ ఆర్థికశాఖ కార్యదర్శి సత్యనారాయణకు ఝలక్..

## రిలీవ్ కావొద్దని సీఎస్ ఆదేశాలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖ కార్యదర్శి సత్యనారాయణకు రాష్ట్ర ప్రభుత్వం ఝలక్ ఇచ్చింది. బాధ్యతల నుంచి రిలీవ్ కావొద్దని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఆయనకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడడంతో మూడ్రోజుల కిందట సత్యనారాయణ నేరుగా వెళ్లి తన మాతృ సంస్థ నార్త్ ఈస్టర్న్ రైల్వేలో జాయిన్ అయ్యారు. రైల్వే ఉన్నతాధికారులు సైతం ఆయనకు వెంటనే పోస్టింగ్ ఇచ్చారు. జాయినింగ్ రిపోర్ట్ ఇవ్వాలంటే సత్యనారాయణకు రిలీవింగ్ ఆర్డర్ కావాలి. ఈ లోపే విషయం తెలుసుకున్న సీఎస్ నీరభ్‌కుమార్ రిలీవ్ కావొద్దంటూ ఆదేశించారు. ఆర్థికశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రావత్ సిక్ లీవ్‌లో ఉండటంతో ఈ నెల 18న రిలీవ్ కావొద్దని సీఎస్ స్పష్టం చేశారు. దీంతో రాష్ట్రం నుంచి తప్పించుకోవాలనుకున్న సత్యనారాయణ ప్రయత్నాలకు చెక్ పడినట్లయ్యింది.

గత వైసీపీ ప్రభుత్వంతో అంటకాగారనే తీవ్ర ఆరోపణలు సత్యనారాయణపై ఉన్నాయి. 2017లో రైల్వే నుంచి వచ్చి ఏపీ ఆర్థికశాఖలో కార్యదర్శిగా సత్యనారాయణ జాయిన్ అయ్యారు. అప్పటి నుంచి ఆశాఖలో ఆయన అరాచకం సృష్టించారు. ఆర్థికశాఖలో జరిగిన అనేక అవకతవకలకు ఆయనే కారణమని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత ప్రభుత్వంలో కేవలం వైసీపీ నేతల అనుచరులుగా ఉన్న కాంట్రాక్టర్లకు మాత్రమే బిల్లులు చెల్లించి మిగతా వారిని పక్కన పెట్టారనే తీవ్ర ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. తాడేపల్లి ప్యాలెస్ నుంచి ఫోన్ వస్తే చాలు ఎవరికి బిల్లులు చెల్లించమంటే వారికి చెల్లించారు. ఈ నేపథ్యంలో బిల్లుల కోసం హైకోర్టులో వేల సంఖ్యలో కేసులు, కోర్టు ధిక్కార కేసులు నమోదయ్యాయి. అడ్డగోలుగా అప్పులు తెచ్చేందుకు ఎన్నో అక్రమ మార్గాలు అనుసరించారు. రకరకాల కార్పొరేషన్లు ఏర్పాటుచేసి వాటి పేరిట చట్టవిరుద్ధంగా అప్పులు తెచ్చారు. మద్యం అమ్మకాలపై భవిష్యత్ ఆదాయాన్ని సైతం తాకట్టుపెట్టి అప్పు తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. సచివాలయం సహా, విలువైన రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులు,ప్రభుత్వ భూములు తాకట్టు పెట్టి అప్పులు తేవటం వెనుక సత్యనారాయణ హస్తం ఉంది. ఇన్ని దారుణాలకు పాల్పడిన సత్యనారాయణ ఎన్డీయే ప్రభుత్వం రాగానే భయంతో రిలీవ్ అయ్యేందుకు ప్రయత్నించారు. దీంతో విషయం తెలుసుకున్న సీఎస్ ఆయనకు చెక్ పెట్టారు.

# తాడేపల్లి ప్రజలకు తీరిన 'దారి' కష్టాలు

## అందుబాటులోకి జగన్ ఇంటి వెనుక రహదారి



అమరావతి: మాజీ సీఎం జగన్ నివాసం ఉంటున్న తాడేపల్లి ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. గత ఐదేళ్లుగా ఇబ్బంది పడిన ఇక్కడి ప్రజలకు తాడేపల్లిలోని జగన్‌నివాసం వెనుక ఉన్న రహదారి అందుబాటులోకి వచ్చింది. జగన్ ఆక్రమించుకున్న రోడ్డు నుంచి, ప్రజలకు విముక్తి లభించింది. ప్రజలు వాడుకోవలసిన రోడ్డుని, ఆక్రమించి తన ప్యాలెస్ ముందు పేదలు ఉండటానికి వీలు లేదని, జగన్ వాళ్ళ ఇళ్లు కూల్చేయించిన విషయం తెలిసిందే. అప్పట్లో ఈ పరిణామం..తీవ్ర వివాదానికి దారి తీసింది. అయినా వైసీపీ నేతలు, అధికారులు స్పందించలేదు. కేవలం రహదారిని అడ్డుకోవడమే కాదు.. అక్కడే ఉన్న భరతమాత విగ్రహాన్ని కూడా అధికారులు స్వామి భక్తి ప్రదర్శించి తొలగించారు. అయితే.. ఇప్పుడు ప్రభుత్వం మారటంతో ఈ రహదారి ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. తాడేపల్లి ప్యాలెస్‌వద్ద ఆంక్షలు తొలగిపోయాయి. విద్యార్థులు, రైతులు, కూలీలకు రోడ్డు అందుబాటులోకి వచ్చింది. అయితే ఆ రోడ్డు మీద వెళ్తున్న ప్రజలు, తాడేపల్లి ప్యాలెస్ చూసి షాక్ తింటున్నారు. రోడ్డు ఆక్రమించి జగన్ తన ప్యాలెస్ కోసం కట్టిన కట్టడాలు, తన ఇంటి చుట్టూ 30 అడుగుల ఎత్తులో కట్టిన ఐరన్ ఫెన్సింగ్ చూసి చర్చించుకుంటున్నారు. ప్రకాశం బ్యారేజీ నుంచి రేవేంద్రపాడు వరకు బకింగ్‌హాం కాలువ కట్టపక్కనే రహదారి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 కోట్లు కేటాయిస్తే, జగన్ మాత్రం ఆ నిధులతో కేవలం తన ఇంటి వరకే రోడ్డు వేయించుకుని, సామాన్య ప్రజలు ఆ రోడ్డు మీదకు రాకుండా ఆంక్షలు విధించారు. సీతానగరం నుంచి రేవేంద్రపాడు వెళ్లేందుకు కూడా ఇది దగ్గర దారి. ఇంతకాలం 1.5 కిలో మీటర్లు అదనంగా తిరిగి వెళ్లిన చిరు వ్యాపారులు.. పాల వ్యాపారులు ఇప్పుడు ఈ రహదారి అందుబాటులోకి రావడంతో ఊపిరి పీల్చుకుంటున్నారు. రోడ్డుపై ఏర్పాటు చేసిన పోలీసు బెటాలియన్ అధికారులు తొలగించారు.

### ప్రైవేటు సెక్యూరిటీ

వైసీపీ అధినేత జగన్‌రెడ్డి భారీగా ప్రైవేట్ సెక్యూరిటీని నియమించుకున్నారు. తాడేపల్లిలోని జగన్ నివాసం చుట్టూ 30మందితో కొత్తగా సెక్యూరిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఇంత పెద్దమొత్తంలో ఆయన ప్రైవేట్ సైన్యాన్ని నియమించుకోవడం చర్చనీయాంశం అవుతోంది. తాము ఏపీ ప్రజలకు మంచే చేశామని, ఓడినా ప్రజల ఆశీర్వాదం తమపై ఎల్లప్పుడూ ఉంటుందని జగన్ ఇటీవల చెబుతూ వస్తున్నారు. తమకు ప్రజలే అండగా నిలుస్తారని చెప్పుకుంటున్న జగన్ రెడ్డి తన ఇంటి చుట్టూ కాపలా కోసం ముప్పై మంది ప్రైవేట్ సైన్యాన్ని ఏర్పాటు చేసుకోవడం విమర్శలకు దారితీస్తోంది.

## జగన్మోహన్‌రెడ్డిపై దొంగతనం కేసు నమోదు చేయాలి

### గుంటూరు ఎస్పీకి ఫిర్యాదు చేసిన టీడీపీ నేతలు

గుంటూరు (చైతన్యరథం): గడిచిన ఐదేళ్ళుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా విధులు నిర్వహించిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజాధనాన్ని లూఠీచేసి నిబంధనలకు విరుద్ధంగా దోచుకున్నారు. తాడేపల్లిలోని తన సొంత ఇంటికి సుమారు రూ.45.54 కోట్ల విలువైన ప్రజా ధనం వెచ్చించి హంగు, ఆర్భటాలతో విలాసవంతమైన మౌలిక సదుపాయాలు కల్పించుకున్నారు. ప్రజల సొమ్ముతో పండగ చేసుకుంటున్న జగన్ పై వెంటనే కేసు నమోదు చేయాలని టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం గుంటూరులో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ మాట్లాడుతూ... ఏ తప్పు చేయని కోడెల శివప్రసాదరావును మానసికంగా వేధించి ఆయనను ఆత్మహత్యకు పాల్పడేలా ప్రవర్తించిన జగన్ అండ్ కో... నేడు ప్రజాధనంతో విచ్చలవిడిగా ఆడంబరాలకు పోతున్న జగన్‌రెడ్డిపై ఎన్ని కేసులు నమోదు చేసిన తప్పులేదన్నారు. వైజాగ్ రుషికొండపై క్యాంపు కార్యాలయం పేరుతో జగన్ రూ.500 కోట్లు వృథా చేశారని మండిపడ్డారు. 'తాడేపల్లి, లోటస్ పాండ్ ఇళ్లకు రూ.50 కోట్లు సీఎంవో ఖాతాలోవి తీసుకువచ్చి ఫర్నిచర్, ఇతర వసతులను తన నివాసంలో అమర్చుకున్నారు. ఆ ఫర్నిచర్ ను తిరిగి అప్పగిస్తానని ప్రతిపక్ష నేత జగన్ ఇప్పటి వరకు ప్రభుత్వానికి ఒక్క లేఖ కూడా రాయలేదు. కర్మ సిద్ధాంతం ప్రతి ఒక్కరు నమ్మాల్సిందే. జగన్ రెడ్డి కోడెలకి చేసిందే ఈరోజు తనకు తిరిగి వచ్చింది. జగన్‌కి ఏ మాత్రం నైతిక విలువలున్నా ప్రభుత్వ సొమ్ముతో తన ఇంట్లోకి కొనుగోలు చేసిన ఫర్నిచర్ని ప్రభుత్వానికి అప్పగించాలి. ' అని రావిపాటి సాయికృష్ణ డిమాండ్ చేశారు.

చైతన్యరథం

# టీటీడీ నిధుల్ని దోచుకున్నారు.. తప్పించుకోలేరు

- ధర్మారెడ్డి, కరుణాకర్‌రెడ్డి మూల్యం చెల్లించుకోక తప్పదు
- టీడీపీ నేత విజయ్‌కుమార్ హెచ్చరిక
- పనులు కట్టబెట్టి దాదాపు రూ. 100 కోట్లకు పైగా కమీషన్లు కొట్టేశారు
- శ్రీవాణి ట్రస్ట్, సమరత సేవా ట్రస్ట్‌కు నిధుల పేరుతో దోపిడీ
- తిరుమల నుండి రాష్ట్రంలో ప్రక్షాళన మొదలైంది



అమరావతి(చైతన్యరథం): టీడీడీ ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి రాజీనామా చేసినా, ఈఓ ధర్మారెడ్డి రిటైరయినా చేసిన తప్పుల నుండి తప్పించుకోలేరని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉన్న నిర్మాణాలు కూల్చి కమీషన్‌లు దండుకోవడానికి కొత్త నిర్మాణాల పేరుతో కుయుక్తులు పన్ని వందలకోట్ల రూపాయలు కొల్లగొట్టారని ధ్వజమెత్తారు. 2023-24లో టీటీడీ ఇంజనీరింగ్ బడ్జెట్ రూ.300కోట్లు మాత్రమే ఉండగా సెప్టెంబర్‌లో ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన భూమన కరుణాకర్‌రెడ్డి మూడు నెలల్లోనే రూ.1,233 కోట్ల పనులకు అనుమతులు మంజూరు చేసి భారీ అక్రమాలకు తెరతీశారు. ధర్మారెడ్డి ఈవోగా ఉండి కరుణాకర్‌రెడ్డి ఛైర్మన్‌గా ఉండి సంవత్సరం మధ్యలో ప్రభుత్వం నుండి అనుమతులు లేకుండా ఏ ఒప్పందం ప్రకారం దాదాపు రూ.1,233 కోట్లను మూడు నెలల్లో మంజూరు చేశారు? అందులో ఎంత తిన్నారు? ఉన్న సత్రాలను నేలమట్టం చేయాల్సిన అవసరం ఏముంది? స్విమ్స్‌లో అడిషనల్ బ్లాక్‌లు, సత్రాల పేరుతో..ఇలా ఏడెనిమిది వర్క్‌లు కట్టబెట్టి అడ్వాన్స్‌లు ఇచ్చాక వాళ్ల దగ్గర నుండి కరుణాకర్‌రెడ్డి 18శాతం చొప్పున రూ.100కోట్లకు పైగా కమీషన్‌లు దండుకున్నారు. ఈవో ధర్మారెడ్డికి తెలిసే కరుణాకర్‌రెడ్డి కుమారుడి కోసం ఇదంతాచేశారని విజయ్‌కుమార్ దుయ్యబట్టారు.

## వెబ్‌సైట్‌లో కనిపించని పనుల వివరాలు

జగన్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ధర్మారెడ్డి, సుబ్బారెడ్డిలు దుర్మార్గపు ఆలోచనలతో కాంట్రాక్టులు కట్టబెట్టి కమీషన్‌లు దండుకున్నారు. ఓడిపోతామనే తెలిసే బడ్జెట్‌ను రూ.1,772కోట్లకు పెంచి దోచుకున్నారు. ధర్మారెడ్డి ఛార్జ్ తీసుకున్నాక 2021-22 నుండి ఇంజనీరింగ్ పనుల వివరాలను దేవస్థానం వెబ్‌సైట్‌లో పెట్టలేదంటే ఏమనుకోవాలి. కట్టబెట్టిన వర్క్‌లను బోర్డు అమోదించిందో.. లేదో కరుణాకర్‌రెడ్డి, ధర్మారెడ్డిలకు మాత్రమే తెలుసు. చేసిందంతా చేసి దోచుకోవాల్సింది దోచుకుని రాజీనామా చేస్తే సరిపోతుందా? ప్రధాని కార్యాలయం కూడా సమాచార హక్కు (ఆర్టీఐ) పరిధిలోకి వస్తుంది. అయితే ధర్మారెడ్డి మాత్రం దేవస్థానం ఆర్టీఐ కిందకు రాదని చెబుతాడు. అందుకే ఏ సమాచారం ఇవ్వసంటున్నాడు. కరుణాకర్‌రెడ్డి వచ్చాక బోర్డు తీర్మానాలు వెబ్‌సైట్‌లో పెట్టడం మానేశారు. ఇంజనీరింగ్ వర్క్‌లకు సంబంధించి 2021-22 వివరాలు మాత్రమే ఉన్నాయి. 2022-23, 2023-24 వివరాలు లేవు. దొంగ ఇంట్లోకి వచ్చేప్పుడు సీసీ కెమెరాలు ఆపి వచ్చినట్లు.. వర్క్ వివరాలు బహిరంగం చేస్తే తమ గుట్టు బయట పడుతుందనే దుర్బుద్ధితో కరుణాకర్‌రెడ్డి, ధర్మారెడ్డిలు బోర్డు తీర్మానాలు వెబ్‌సైట్‌లో లేకుండా చేశారు. రూ.100కోట్లకు పైగా కమీషన్ల రూపంలో కొట్టేశారు. వీటిని సమీక్షించాల్సిన ఛీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి, దేవాదాయశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాలవలవన్, ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కళ్లప్పగించి చూస్తూ సహకరించారు. వీళ్లతో పాటు, తప్పులకు సహకరించిన ఫైనాన్స్ సెక్రటరీ సత్యనారాయణ ఎక్కడికి పారి పోయినా తప్పించుకోలేరని విజయ్‌కుమార్ స్పష్టం చేశారు.

## సమరత సేవ ట్రస్ట్‌కు ఇచ్చిన రూ.32 కోట్ల మతలబేమిటి?

శ్రీ వాణి ట్రస్ట్ గురించి గత సంవత్సరం జూన్‌లో టీటీడీ ఒక శ్వేత పత్రం విడుదల చేసింది. ఆ పత్రం ప్రకారం..శ్రీవాణి ట్రస్ట్ కు వచ్చిన నిధుల ద్వారా మొత్తం 2,273 దేవాలయాలను కడతామని.. అందులో 1,953 దేవాలయాలు దేవాదాయ శాఖ ద్వారా, 320 గుడులు సమరత సేవ ట్రస్ట్ ద్వారా నిర్మించనున్నట్లు చెప్పారు. ప్రతి గుడికి రూ. 10 లక్షల వంతున కేటాయించినట్లు శ్వేతపత్రంలో తెలియజేశారు. అంటే దాదాపు 32కోట్లు సమరత సేవా ట్రస్ట్‌కు ఇచ్చారు. కానీ ఆ సమరత సేవా ట్రస్ట్ వెబ్ సైట్‌కు వెళ్లి చూస్తే.. ప్రతి గుడికి 5 లక్షలు మాత్రమే తీసుకున్నట్లు, అది కూడా 2015-18 మధ్యలో టీటీడీ ఇచ్చిన రూ.25 కోట్ల గ్రాంటు కింద అని ఉంది. వాళ్ల వెబ్‌సైట్ ప్రకారం 2015- 18 మధ్యలో టీటీడీ 502 దేవాలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందని.. 502 గుళ్లను 13 జిల్లాల పరిధిలో 278 మండలాల పరిధిలో కట్టామని చెప్పారు. సమరసత సేవ ట్రస్ట్ వివరాలు కేవలం 2020 దాకా మాత్రమే ఉన్నాయి. 2019-20 సంవత్సరంలో టీటీడీ నుంచి 320 గుళ్ల కోసం గుడికి 10 లక్షల చొప్పున తీసుకున్నట్లు వెబ్‌సైట్‌లో ఎక్కడా చెప్పలేదు. 2020 తర్వాత ఏ రకమైన అకౌంట్లు, ఆడిట్ రిపోర్టు, వార్షిక నివేదికలు సమరత సేవా ట్రస్ట్ వెబ్‌సైట్‌లో కనిపించలేదు. 2020 సంవత్సరం తర్వాత వెబ్ సైట్ పని చేస్తున్నట్లే కనపడలేదు. కనీసం టీటీడీ ఇచ్చిన శ్వేతపత్రంలో కూడా సమరత సేవా ట్రస్ట్ ఎన్ని జిల్లాల్లో ఎన్ని మండలాల్లో, ఎక్కడెక్కడ గుళ్లను కట్టించిందీ చెప్పలేదు. 2018 దాకా ఒక గుడి కట్టడానికి, పునరుద్ధరణకు అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ.5 లక్షలు ఇచ్చినప్పుడు.. 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక రూ.10 లక్షలు ఎందుకిచ్చారు? ఒకేసారి రెండింతలు చేయుడానికి కారణం ఏమిటి? 2014-19మధ్య తెలుగుదేశం ప్రభుత్వంలో జనరల్ అకౌంట్ నుంచి ఇచ్చినప్పుడు.. వైకాపా ప్రభుత్వంలో కొత్తగా శ్రీవాణి ట్రస్ట్ అంటూ ఏర్పరచి దానిలో నుంచి నిధులు ఇవ్వాల్సిన అవసరమేముంది? మొదట పీవీఆర్కే ప్రసాద్ ద్వారా ప్రారంభమై.. ఆ తర్వాత ఐఏఎస్ అధికారులు ఎమ్మీకే మూర్తి, దాసరి శ్రీనివాసులు ద్వారా నడిచిన ఈ ట్రస్ట్‌లో ఆ తరువాత ఐఏఎస్‌లు పోయి మామూలు వ్యక్తులు వచ్చి చేరారు. ఇక దేవాదాయ శాఖ ద్వారా ఏమి చేస్తున్నారో, కొత్తగా వచ్చిన ఈఓ నే చూసుకోవాలని విజయ్ కుమార్ అన్నారు.

## మడ అడవుల్లో శ్రీవారి ఆలయ నిర్మాణమా?

కాస్టింగ్ యార్డ్ నిర్మాణానికి నవీ ముంబై తీర ప్రాంతంలోని మడ అడవుల్లో 16 ఎకరాలను మహారాష్ట్ర ప్రభుత్వం ఎల్ అండ్ టీ కి కేటాయిస్తే దాంట్లోని 10 ఎకరాలను ఇప్పుడు శ్రీవారి గుడికి కేటాయించింది. మడ అడవుల్లో సీఆర్‌జెడ్ నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేపట్టడం చట్ట విరుద్ధం. అక్కడ పర్యావరణ నిషేధాలు ఉన్నాయని టీటీడీకి రెండేళ్ల క్రితమే తెలుసు. మహారాష్ట్ర ప్రజలు రెండేళ్ల క్రిందటే ఉద్యమాలు చేసి మడ అడవుల్లో శ్రీవారి ఆలయం కట్టకుడదని అభ్యంతరం చెప్పారు. కేంద్రానికి ఫిర్యాదు కూడా చేశారు. ఈ ఫిర్యాదుల ఫలితంగా 40వేల చదరపు అడుగుల్లో ఆలయ నిర్మాణం చేపట్టాలని టీటీడీ భావిస్తే, కేంద్రం కేవలం 11వేల చదరపు అడుగులకే అనుమతి ఇచ్చింది. ఆపై పర్యావరణ వాదులు ఈ మడ అడవుల్లో శ్రీరావారి ఆలయం గురించి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్లో ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం రాగానే మూడు రోజుల క్రితం మహారాష్ట్రలోని పర్యావరణ వాదులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి సైతం ఫిర్యాదు చేశారు. తిరుమలలో ప్లాస్టిక్ వాడరాదని చెప్పే టీటీడీ.. మహారాష్ట్రలో నవీ ముంబైలో శ్రీవారి ఆలయ విషయంలో పర్యావరణ నిబంధనలను ఎందుకు పాటించడం లేదు. కేంద్రంతో మొట్టికాయలు వేయించుకుంటూ టీటీడీ పరువును ధర్మారెడ్డి ఎందుకు బజారున పడేశారు. రాజధాని అమరావతిలో శ్రీవారి ఆలయానికి 150 ఎకరాలు కేటాయిస్తే వైసీపీతో కలిసిపోయిన ధర్మారెడ్డి 30 ఎకరాలు చాలని చిన్న ఆలయాన్ని నిర్మింపచేశారు. మహారాష్ట్రలో మాత్రం సీఆర్జెడ్ నిబంధనలు కాదని మరీ ఆలయ నిర్మాణం చేపడతారా? ఇందులో ఎంత మొత్తం చేతులు మారింది? చివరికి జాతీయ హరిత ట్రిబ్యునల్ మందలించినా, కేసు వేసినా ఎందుకు ముందుకెళ్లారని విజయ్‌కుమార్ ప్రశ్నించారు.

## టీటీడీని సలహాదారులతో నింపేశారు

టీడీపీ హయాంలో లేని సలహాదారుల విధానాన్ని టీటీడీలోకి ధర్మారెడ్డి తీసుకొచ్చి తనకిష్టం వచ్చినవాళ్లని సలహాదారులుగా కీలక విభాగాల్లో నింపేశారు. ధర్మారెడ్డి పెట్టుకున్న సలహాదారుల జాబితా చాంతాడంత ఉంది. అకౌంట్స్ విభాగంలో నరసింహ మూర్తి, ఇంజనీరింగ్ విభాగంలో కొండలరావు (రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్), రామచంద్ర రెడ్డి, బర్డ్ హాస్పటల్ విభాగంలో గురవారెడ్డి, విజిలెన్స్ విభాగంలో ప్రభాకర్, ఫైబర్ విభాగంలో సందీప్, ఎస్టేట్ విభాగంలో మల్లికార్జున, ఎస్వీబీసీ విభాగంలో మంగ్లీ, విజయ కుమార్, ప్రజాసంబంధాల విభాగంలో సాక్షి నుండి నాగేష్, విద్యాశాఖ, ధర్మ ప్రచార పరిషత్ విభాగాల్లో అడ్డగోలు నియామకాలు వంటివి విచ్చలవిడిగా చేస్తూ ధర్మారెడ్డి టీటీడీని తన జేబు సంస్థగా మార్చుకున్నారని విజయ్‌కుమార్ విమర్శించారు.

## న్యాయవిచారణకు ఆదేశించాలి

ఇక శానిటేషన్ పేరుతో దోపిడీకి యత్నించటం, అప్పటి మంత్రి రోజాకి ప్రతి వారం 50 నుంచి అరవై దర్శనం లెటర్ల దగ్గర నుంచి, విశాఖ స్వరూపానంద ఆశ్రమానికి నూరు శాతం అతిక్రమణలతో భవన అనుమతులు ఇవ్వటం వరకు వేల కొద్దీ అభియోగాలు ధర్మారెడ్డి మీద ఉన్నాయి. ధర్మారెడ్డి గత ఐదేళ్లలో కచ్చితంగా టీటీడీలో దేవుడికి రెండో స్థానం ఇచ్చి రాజకీయాలకు, అవినీతికి మొదటి స్థానం ఇచ్చారు. చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రంలో ప్రక్షాళనను తిరుమల నుంచే ప్రారంభించింది. అందులో భాగంగానే కొత్త ఈవోగా శ్యామలరావును నియమించింది. ఐదేళ్ల ధర్మారెడ్డి లీలలు మామూలు డిపార్ట్‌మెంటల్ విచారణతో తేలే విషయాలు కావు. ప్రతి అవినీతికి మూలాలు చాలా లోతుల్లో ఉన్నాయి. అందుకని ధర్మారెడ్డిని రిలీవ్ చెయ్యకుండా, ఆయన హయాంలో జరిగిన అన్ని విషయాల మీద న్యాయ విచారణకు ఆదేశించాలని ప్రభుత్వాన్ని విజయ్‌కుమార్ కోరారు.

---

## కర్మ ఎవరినీ వదిలిపెట్టదు..

### - జగన్‌పై అమర్నాథ్‌రెడ్డి ఫైర్

అమరావతి(చైతన్యరథం): కర్మ ఎవరినీ వదిలిపెట్టదని మాజీ సీఎం జగన్‌రెడ్డినుద్దేశించి పలమనేరు ఎమ్మెల్యే, మాజీమంత్రి అమర్‌నాథ్‌రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు సోమవారం ఎక్స్‌లో అమర్‌నాథ్‌రెడ్డి ఒక పోస్టు పెట్టారు. ఇంటి ముందుకు మీడియా వస్తేనే భరించ లేకపోతున్నావ్.. చంద్రబాబు ఇంటి మీద డ్రోన్లు ఎగరేసిన సంగతి మరిచావా జగన్ రెడ్డి. చంద్రబాబు ఇంటి పక్కనున్న ప్రజా వేదికను కూల్చిన సంగతి మరిచావా మాజీ సీఎం. సీఎంగా ఉన్నంత వరకు పరదాలు.. ఇప్పుడు ప్రైవేట్ సెక్యూరిటీ. ప్రైవేట్ సెక్యూర్టీలో కూడా కడుపు మండిన పేదలు ఉంటారు గుర్తుంచుకో జగన్. కర్మ ఎవ్వరిని వదిలపెట్టదని అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు.

## వైసీపీకి శిద్ధా రాజీనామా



అమరావతి: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం తర్వాత ఆ పార్టీ నేతలు ఒక్కొక్కరుగా రాజీనామా చేయడం మొదలుపెట్టారు. మాజీ మంత్రి, సీనియర్ నేత రావెల కిశోర్ బాబుతో మొదలైన రాజీనామాలు ఇంకా ఆగలేదు. ఇప్పటికే పలువురు సీనియర్లు, కీలక నేతలు, రాజీనామా చేసి బయటికి వచ్చేశారు. తాజాగా మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత శిద్దా రాఘవరావు పార్టీకి రాజీనామా చేశారు. సోమవారం తన రాజీనామా లేఖను అధినేత జగన్ మోహన్ రెడ్డికి పంపారు. వ్యక్తిగత కారణాల రీత్యా పార్టీ నుంచి తప్పుకుంటున్నట్లు శిద్దా ప్రకటన కూడా చేశారు. శిద్దా రాఘవరావు 2014లో టీడీపీ కూటమి గెలిచినప్పుడు చంద్రబాబు క్యాబినెట్లో అటవీశాఖ మంత్రిగా పనిచేశారు. అయన దర్శి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2019 ఎన్నికల్లో ఒంగోలు ఎంపీగా టీడీపీ తరపున పోటీ చేసిన శిద్దా ఓడిపోయి.. వైసీపీ అధికారంలోకి రాగానే ఆ పార్టీ కండువా కప్పేసుకున్నారు. ఈయన పార్టీ మారటంతో ఇలాంటి వ్యక్తికా ఇంత ప్రాధాన్యత ఇచ్చిందని టీడీపీ పెద్దలు కూడా ఒకింత ఆవేదనకు లోనైన పరిస్థితి ఏర్పడింది. వైసీపీలో చేరాక పెద్దగా ప్రాధాన్యత కూడా లభించలేదు. చివరికి ఎమ్మెల్యే టికెట్ కూడా రాలేదు.

## కారును ఢీకొట్టిన పులి

- బద్వేలు నుంచి నెల్లూరుకు వస్తున్న కారు
- నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలంలో పెద్దపులి సంచారం
- కాళ్లకు తీవ్ర గాయాలైనప్పటికీ అడవిలోకి పరుగులు తీసిన వైనం

నెల్లూరు: నెల్లూరు-ముంబయి జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న ఓ కారును పెద్దపులి ఢీకొట్టింది. కడప జిల్లా బద్వేలుకు చెందిన వ్యక్తులు కొందరు కారులో నెల్లూరు వెళుతుండగా సోమవారం ఈ ఘటన జరిగింది. రోడ్డును దాటే క్రమంలో పెద్దపులి అటుగా వస్తున్న కారును ఢీకొట్టింది. పెద్దపులిని కారు కొంతదూరం వరకు ఈడ్చుకెళ్లినట్టు ప్రత్యక్షసాక్షులు వెల్లడించారు. కాళ్లకు తీవ్ర గాయాలైనప్పటికీ ఆ పులి అడవిలోకి పరుగులు తీసిందని తెలిపారు. పెద్దపులి ఢీకొట్టిన ఘటనలో కారు ముందు భాగం ధ్వంసమయింది. ఈ ఘటన నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం పరిధిలో జరిగింది. పెద్దపులి సంచరిస్తోందన్న వార్తతో మర్రిపాడు మండల వాసులు హడలిపోతున్నారు. కారులోని ప్రయాణికులైతే వణికిపోయారు. డ్రైవర్ శ్రీనివాసులు బ్రేక్ వేయడంతో పెద్దపులి ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నట్టు తెలుస్తోంది. పెద్దపులి కారును ఢీకొట్టిన ఘటనపై సమాచారం అందుకున్న అటవీశాఖ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. పెద్దపులి కోసం అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపడతామని వెల్లడించారు.

# వాషింగ్టన్ డీసీలో 500 కార్లతో భారీ ప్రదర్శన

- కూటమి గెలుపుతో అమెరికా రాజధానిలో ప్రవాసాంధ్రుల సంబరాలు
- ఆన్ లైన్‌లో మాట్లాడిన పెమ్మసాని, సుజన చౌదరి



వాషింగ్టన్ డీసీ (చైతన్యరథం): ఏపీలో ఎన్డీయే కూటమి అఖండ విజయం సాధించడం, ముఖ్యమంత్రిగా చంద్రబాబు... మంత్రులు బాధ్యతలు స్వీకరించడం పట్ల అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీలో టీడీపీ, జనసేన, బీజేపీకి చెందిన ప్రవాసాంధ్రులు పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు. మూడు పార్టీల జెండాలు చేతబూని...ఎన్డీయేకు అనుకూలంగా నినాదాలు చేశారు. 500కార్లతో భారీ ప్రదర్శన నిర్వహించారు. అంతకు ముందు ప్రవాసాంధ్రులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆన్‌లైన్ ద్వారా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, శాసనసభ్యులు సుజనా చౌదరి, రోషన్‌కుమార్, సుందరపు విజయ్‌కుమార్, ఎన్ఆర్ఐ యూఎస్ఏ కోఆర్డినేటర్ జయరాం కోమటి ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ..ఈఅఖండ విజయంలో భాగస్వాములైన ఎన్ఆర్ఐలకు అభినందనలు. అనేక వ్యయప్రయాసలకు ఓర్చి ప్రపం చవ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రులందరూ జన్మభూమికి వచ్చి కూటమి విజయంలో పాలుపంచుకున్నారన్నారు.

సుజనా చౌదరి మాట్లాడుతూ.. రాక్షస ప్రభుత్వాన్ని తరిమికొట్టడంలో ప్రవాసాంధ్రులు తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించారు. రాష్ట్రాభివృద్ధిలోనూ ఎన్ఆర్ఐలు కీలకపాత్ర పోషించాలన్నారు. ఎన్ఆర్ఐ టీడీపీ యూఎస్ఏ కోఆర్డినేటర్ జయరాం కోమటి మాట్లాడుతూ.. ఓటర్లు చూపిన విజ్ఞత, ప్రజ్ఞ, చైతన్యం వల్లే ఇంతటి ఘనవిజయం సాధ్యపడింది.

సొంగా రోషన్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఆర్థిక నేరస్థులకు,హంతకులకు, అరాచక శక్తులకు చోటులేదని ఈ ఎన్నికలు రుజువు చేశాయన్నారు.

సుందరపు విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. కూటమిగా ఏర్పడటం, మోదీ, చంద్రబాబు, పవన్‌కల్యాణ్ రాష్ట్రాన్ని పునర్ నిర్మించగలుగుతారనే విశ్వాసం గెలుపునకు పునాది. రాష్ట్రాభివృద్ధి కోసం భవిష్యత్ లోనూ ఎన్ఆర్ఐలు తమ సహాయసహకారాలను కొనసాగించాలన్నారు.

తానా మాజీ అధ్యక్షులు సతీష్ వేమన మాట్లాడుతూ.. జగన్‌రెడ్డి లాంటి ఉన్మాదులకు ఈ తీర్పు ఓ హెచ్చరిక. టీడీపీ విజయంలో ఎన్ఆర్ఐల భాగస్వామ్యం మరువలేనిదన్నారు.

గుంటూరు మిర్చియార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ..కూటమి చారిత్రక విజయం సాధించింది. ప్రవాసాంధ్రుల సంబరాలు అంబరాన్ని అంటాయి. ఏపీలో కంటే మిన్నగా తమ ఆనందాన్ని, హర్షాన్ని పంచుకున్నారు.

ఈ సభా కార్యక్రమాన్ని భాను మాగులూరి సమన్వయ పరిచారు. ఈకార్యక్రమంలో సుధీర్ కొమ్మి, విజయ్ గుడిసేవ, యాష్ బొద్దులూరి, సాయి బొల్లినేని, వేణు పులిగుజ్జు, అనిల్ ఉప్పలపాటి, త్రిలోక్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నరేన్ కొడాలి, చంద్ర బేవర, శ్రీరామ్ తనికెళ్ల, ప్రవీణ్ దాసరి, చౌదరి యలమంచిలి, సతీష్ చింత, రాజేష్ కాసరనేని, రవి అడుసుమిల్లి, రమేష్ గుత్తా, సాయిసుధ పాలడుగు, మంజూష గోరంట్ల, శుభ ఎర్రంశెట్టి, రాధికా రామాయణం, సురేఖ చనుమోలు, సంజయ్ నాయుడు, కృష్ణ గుడిపాటి, యువ సిద్ధార్థ్ బోయపాటి,సమంత, మురళి, వినీల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఛార్లెట్‌లో ఘనంగా ఎన్డీయే కూటమి

# విజయోత్సవ సభ

*కేక్ కట్ చేసి సందడి చేసిన పలువురు ఎన్ఆర్ఐలు*



ఛార్లెట్ (చైతన్యరథం): ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి 164 స్థానాలు కైవసం చేసుకుని అద్భుతమైన విజయము సాధించడంతో పాటు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భాన్ని పురస్కరించుకుని నార్త్ కరోలినాలో ఛార్లెట్‌లో ఎన్ఆర్ఐ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ఘనంగా విజయోత్సవ సంబరాలను నిర్వహించారు. 125 కార్లతో విజయోత్సవ ర్యాలీతో పాటు కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఛార్లెట్‌లోని మేసర్ ఫామ్‌హౌజ్‌లో విజయోత్సవ వేడుకలను పెద్దఎత్తున జరిపారు. ఈ కార్యక్రమానికి దాదాపు 1000 మందికిపైగా హాజరయ్యారు.

ఈ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన ఎన్నారై నాయకులను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. గుంటూరు ఎంపిగా గెలిచిన డా. చంద్ర పెమ్మసానిని, ఉదయగిరి ఎమ్మెల్యే సురేష్ కాకర్ల, చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రామును పలువురు అభినందిస్తూ ఎన్నారైలుగా ఆంధ్రప్రదేశ్ కు వెళ్లి రాష్ట్రానికి సేవలందిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. కాగా ఈ ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ కూటమి అభ్యర్థుల విజయంకోసం ఛార్లెట్ తదితర ప్రాంతాల నుంచి ఏపీకి వెళ్ళిన పలువురు తాము ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం చేసిన ప్రచార, ఇతర విషయాలను ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు వీడియోల ద్వారా ఎన్నారైలు తమ గెలుపుకోసం చేసిన కృషిని మరవలేమంటూ, వారు చేసిన సహాయం ఇంకా కొనసాగించి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, ప్రగతికి కృషి చేయాలని కోరారు. జూమ్ మీటింగ్లో గుంటూరు ఏంపీ చంద్ర పెమ్మసాని, ఎమ్మెల్యే సురేష్ కాకర్ల, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఎన్నారై టీడీపీ నాయకుడు జయరాం కోమటి తదితరులు మాట్లాడారు.

ఈ విజయం కోసం పడిన కష్టాలను, చేసిన సహాయాన్ని మరువలేమన్నారు. కార్యక్రమం తరువాత వచ్చిన వారందరికీ బ్రహ్మాండమైన విందు భోజనాన్ని అందించారు. ఛార్లెట్ లోనూ ఇతర ప్రాంతాల్లో ఉన్న టీడీపీ నాయకులు, జనసేన నాయకులు, బీజేపీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## బే ఏరియాలో కూటమి విజయోత్సవ సంబరాలు



ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి వైసీపీని చిత్తుగా ఓడించి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా నాలుగోసారి ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో అమెరికాలోని బే ఏరియాకి చెందిన చంద్రబాబు, పవన్ కల్యాణ్ అభిమానులు, టీడీపీ, జనసేన, భాజపా కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం సాయంకాలం కాలిఫోర్నియా రాష్ట్రం.. ఫ్రీమోంట్ నగరంలోని సెంట్రల్ పార్క్ ఈ సంబరాలకి వేదిక అయ్యింది. ఎన్నారై తెలుగుదేశం అధ్యక్షుడు కోమటి జయరాం పర్యవేక్షణలో స్థానిక ఎన్నారై టీడీపీ ప్రముఖులైన కోగంటి వెంకట్‌ఆధ్వర్యంలో ఈకార్యక్రమం ఆద్యంతం వైభవంగా జరిగింది. 900మందికి పైగా ప్రవాసాంధ్రులు ఈ వేడుకల్లో పాల్గొని ఆంధ్రప్రదేశ్ బంగారు భవిష్యత్తుని చంద్రబాబు తీర్చిదిద్దగలరన్న ఆకాంక్షని వెలిబుచ్చారు.మహిళలు, చిన్నారులు ఈ సంబరాల్లో పెద్ద ఎత్తున పాల్గొనడం విశేషం. తొలుత ఫ్రీమోంట్‌లోని హాప్కిన్స్ స్కూల్ నుంచి 250కి పైగా కార్లతో ర్యాలీగా సమావేశ స్థలానికి చేరుకున్న తెలుగుదేశం,జనసేన, భాజపా, అభిమానులు 4గంటలకు పైగా వివిధ కార్యక్రమాలు నిర్వహించి ఆంధ్రప్రదేశ్ బంగారు భవిష్యత్తుకు చంద్రబాబు అనుభవం, దక్షత, పవన్ కళ్యాణ్ నిబద్ధత, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వం అత్యంత అవసరమని నినదించారు. కోమటి జయరాం, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, భాజపా శాసనసభ్యుడు సుజనా చౌదరి, జనసేన శాసనసభ్యురాలు లోకం మాధవి ఈ విజయోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి వీడియో కాల్ ద్వారా ప్రసంగించారు.

ఆంధ్రప్రదేశ్‌లో విధ్వంసకరమైన ప్రజావ్యతిరేక పాలనను అంతమొందించడంలో టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం కీలకపాత్ర పోషించడం హర్షణీయం. ఈ విజయం అందరిది. రాష్ట్రాభివృద్ధి, యువత భవిష్యత్తు, ప్రజా సంక్షేమమే చంద్రబాబుకి ముఖ్యం. రాష్ట్రాభివృద్ధి కోసం ఆయన చేస్తున్న పోరాటంలో ఎన్నారైలు మరింత చురుకైన పాత్రను పోషించుదామని కోమటి జయరాం పిలుపునిచ్చారు.

పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇది ఒక చారిత్రాత్మక విజయమని అభివర్ణించారు. ఇంతటి విజయాన్ని ఇచ్చిన తెలుగుదేశం, జనసేన, భాజపా నాయకులకు, కార్యకర్తలకు యావత్ రాష్ట్ర ప్రజానీకానికి, ఎన్నారైలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు.

సుజనా చౌదరి మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో ఎన్ఆర్ఐలు కొన్ని నెలల పాటు ఉద్యోగాలు, కుటుంబాల్ని వదలి రాష్ట్రంలోనే ఉంటూ కూటమి విజయం కోసం ఎనలేని కృషి చేశారు. వారందరికీ ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు.

రాష్ట్రాభివృద్ధి కోసం పవన్ కల్యాణ్‌కి, చంద్రబాబుకి ఎన్నారైలు మరింత చేదోడు వాదోడుగా ఉంటారని లోకం మాధవి ఆశాభావం వ్యక్తం చేశారు.

వెంకట్ కోగంటి ప్రసంగిస్తూ.. అవినీతిపాలనని అంతమొందించడానికి టీడీపీ యువనేత నారా లోకేష్ చేసిన యువగళం యాత్ర యువతకి స్ఫూర్తి దాయకంగా నిలిచిపోతుందని కొనియాడారు.. ఇంతటి ఘనవిజయం కోసం అరహరం శ్రమించిన చంద్రబాబుకి, పవన్ కళ్యాణ్‌కి, భాజపా నాయకులకు ప్రతేక ధన్యవాదాలు తెలిపారు.



స్థానిక ఎన్నారై నాయకులుభక్తా భల్లా, విలేఖ్య, జనసేన నాయకులు రెడ్డయ్య, చంద్ర, భాజపా నాయకులు తిరుపతయ్య, తదితరులు ఈ విజయం కోసం పాటు పడిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

ఈకార్యక్రమాన్ని శ్రీనివాస్ తాడపనేని, గాంధీ పాపినేని, జగదీష్ గింజుపల్లి, విజయ్ గుమ్మడి, వీరు ఉప్పల, విజయ ఆసూరి, రమేష్ కొండా, బాబు ప్రత్తిపాటి సమన్వయపరచగా, హరి బొప్పూడి, నరహరి, అశోక్ మైనేని, విష్ణు బూరుగుపల్లి, రాజా కొల్లి, తిరు కాకరాల, అనిల్ అరిగే, నవీన్ కొండపల్లి,ప్రసాద్ మంగిన, సీతారాం కొడాలి, తదితరులు సమర్థవంతంగా నిర్వహించారు.

చంద్ర గుంటుపల్లి, వెంకట్ జెట్టి, అడుసుమల్లి వెంకట్, శ్రీనివాస్ వీరమాచినేని, రవికిరణ్ అలేటి, హరి సన్నిధి, మోహన్ మల్లంపాటి, దివ్య, సునీత రాయపునేని, శిరీష నెక్కలపూడి, శైలజ వెల్లంకి, శ్రావ్య పిన్నమనేని, సిరియాలు, ప్రభ మల్లారపు, ప్రత్యూష, రూప, రుద్రాణి, లోకేష్, ముచ్చెర్ల గోపి, మురళి గొడవర్తి, రాందాస్, అనంత్, మురళి, నవీన్ కొడాలి, కృష్ణ కోగంటి, రాం భైరపునేని, శివ, హర్ష యడ్లపాటి, కృష్ణమోహన్ మట్టపర్తి, తదితర ముఖ్యులు హాజరయ్యారు.

హాజరైన వారందరికీ బే ఏరియాలోని ప్రముఖ రెస్టారెంట్లు బిర్యానీ జంక్షన్, ఆహా, బిర్యానీస్ (మిల్పిటాస్), విజేత స్వగృహ ఫుడ్స్, ఆర్ఆర్ఆర్ బిర్యానీస్ (ఫ్రీమోంట్), ఆర్ఆర్ఆర్. బిర్యానీస్ (మౌంటైన్ వ్యూ), ఘుమఘుమలు.. పసందైన భోజనం సమకూర్చాయి. కార్యక్రమ నిర్వాహకులు వెంకట్ కోగంటి కార్యక్రమం విజయవంతమవ్వడానికి కృషిచేసిన వాలంటీర్లకి, హాజరయ్యిన వారికి, స్పాన్సర్లందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు అఖండ స్వాగతం



- సుంకలమ్మ గుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు
- పెద్ద ఎత్తున పాల్గొన్న ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు

ఉరవకొండ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కి అనంతపురం జిల్లా సరిహద్దుల్లో అఖండ స్వాగతం లభించింది. రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి సోమవారం జిల్లా సరిహద్దులైన గుత్తి మండలంలోని సుంకులమ్మ గుడి వద్దకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చేరుకున్నారు. సుంకులమ్మ గుడి వద్ద అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుంకులమ్మ గుడిలో అమ్మవారికి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుత్తి పట్టణానికి చేరుకోగా ప్రజా ప్రతినిధులు, నాయకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. గుత్తి పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి, ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## ఫర్నీచర్ దొంగ జగన్‌పై 409 సెక్షన్ కింద కేసు నమోదు చేయాలి

- డిమాండ్ చేసిన ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్



ఎన్టీఆర్ జిల్లా (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గత ఐదేళ్లుగా అధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా నిధులు దుర్వినియోగం చేయడంతో పాటు... తన సొంతింటికి సైతం ప్రభుత్వ ఖజానా నుంచే విలువైన ఫర్నీచర్ కొనుగోలు చేశారని, అధికారం కోల్పోయినప్పటికీ వాటిని ప్రభుత్వానికి సరెండర్ చేయకుండా వాడుకుంటున్న జగన్‌పై చర్యలు తీసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ డిమాండ్ చేశారు. ఫర్నీచర్ విషయంలో గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావుపై అసత్య ఆరోపణలు చేసిన వైసీపీ నేతలు... ఇప్పుడు ఏం సమాధానం చెబుతారు అని ప్రశ్నించారు. కోడెల శివప్రసాదరావు తప్పు చేసి చనిపోలేదని, వైసీపీ నేతల వేధింపులకు గురై ఆత్మహత్యకు పాల్పడ్డారని అన్నారు. కోడెలది ఆత్మహత్య కాదని... వైసీపీ నేతలు చేసిన హత్య అని రఘురామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ తన ఇంట్లో మంచం, కుర్చీలు కూడా ప్రభుత్వ డబ్బుతో కొనుగోలు చేయడం దారుణమన్నారు. నాడు లక్ష రూపాయలు విలువ చేసే ఫర్నీచర్‌ను కోడెల శివప్రసాదరావు దొంగిలించారని ఆయనపై తప్పుడు కేసులు పెట్టి మానసికంగా హింసించి హతమార్చారని మండిపడ్డారు. 2019 ఆగస్టు 7, 20వ తేదీల్లో అప్పటి అసెంబ్లీ కార్యదర్శికి, స్పీకర్ తమ్మినేని సీతారామ్‌కు తన ఇంటి నుండి ఫర్నీచర్ తీసుకెళ్లాలని కోడెల శివప్రసాదరావు రెండుసార్లు లేఖలు రాసినా... వాటిని వైసీపీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకులేదన్నారు. తన దగ్గరున్న ఫర్నీచర్‌ను వెంటనే తీసుకెళ్లాలని, లేదంటే వాటి విలువ చెప్తే డబ్బులు చెల్లిస్తానని నాడు కోడెల శివప్రసాదరావు కోరినప్పటికీ వైసీపీ ప్రభుత్వం కక్షపూరితంగా 409 సెక్షన్ అంటే పదేళ్ల శిక్ష పడే సెక్షన్ కింద కేసులు నమోదు చేయడం నిజం కాదా అని ప్రశ్నించారు.

# శాంతి, సంతోషానికి, త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినం

## వినుకొండ ఈద్గా మైదానంలో ముస్లింలతో కలిసి జీవీ ప్రత్యేక ప్రార్థనలు



వినుకొండ (చైతన్యరథం): శాంతి, సంతోషానికి, త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినం అంటూ ముస్లిం సోదరులకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు శుభాకాంక్షలు తెలియజేశారు. భగవంతుడిపై విశ్వాసం, నిస్వార్థ గుణానికి మారుపేరుగా బక్రీద్ పండుగ నిలుస్తుందని అందరూ గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. త్యాగనిరతితో పాటు కోరికలు, స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవతను వెదజల్లాలన్నదే బక్రీద్‌లో దాగి ఉన్న ప్రధాన పరమార్థం అని తెలిపారు జీవీ. బక్రీద్ సందర్భంగా వినుకొండ ఈద్గా మైదానంలో ముస్లింలు సామూహిక ప్రార్థనలు చేశారు. ఆ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు ఈద్గా మైదానానికి తరలివచ్చిన ముస్లిం సోదరులు అందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇస్లాం బోధకులు బక్రీద్ సందేశం ఇస్తూ మంచి వర్షాలు కురవాలని, ప్రతి ఒక్కరూ పరస్పరం సౌహార్ధతతో మెలగాలని సూచించారు. అనంతరం మాట్లాడిన జీవీ ఆంజనేయులు బక్రీద్ స్ఫూర్తితో వినుకొండ ప్రజలంతా సర్వమత సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. ఈద్గా అభివృద్ధి చేయాలని గతంలో ముస్లిం సోదరులు అనేకసార్లు కోరారని, వారి కోరిక మేరకు తప్పకుండా తనవంతు సహకా రం అందిస్తానని హామీ ఇచ్చారు. కేంద్రంలో ఎన్డీయే, రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి అధికారం లోకి వచ్చాయని.. కచ్చితంగా కాంపౌండ్ వాల్ నిర్మాణానికి, ఈద్గా అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. అలానే పెద్ద షాదీఖానా కావాలని ముస్లింలు గతంలో కోరారన్న జీవీ ఎస్‌ఎస్పీ కాలనీలో తప్పనిసరిగా షాదీఖానా నిర్మాణాన్ని చేపడతామన్నారు. రానున్న 2-3 సంవత్సరాల్లో షాదీఖానాను పూర్తి చేసేలా ప్రణాళికతో ముందుకెళ్తున్నామని చెప్పారు. గుర్రం జాషువా గ్రంథాలయం, టీటీడీ కల్యాణ మండపం, ఎస్సీ, బీసీ భవనాలను కూడా భవిష్యత్తులో కచ్చితంగా పూర్తి చేస్తామన్నారు. ఎన్‌ఎస్పీ మైదానంలో అద్భుతమైన పార్కునూ తీర్చిదిద్దుతాం అని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో తన గెలుపునకు ముస్లింలు ఎంతో సహకారం అందించారని... వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఈద్‌తో అందరి జీవితాలు ఆనందోత్సాహాలతో నిండాలని... కష్టాలన్నీ తొలగి, కోరుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని మనస్ఫూర్తిగా ఆ అల్లాను వేడుకుంటున్నా అన్నారు జీవీ ఆంజనేయులు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి షమీంఖాన్, పట్టణ పార్టీ అధ్యక్షుడు అయుబ్ ఖాన్, సౌదగర్ జానీబాషా, గోల్డ్ కరిముల్లా, రియల్ ఎస్టేట్ జాని, అజీజు, కొండముట్ల సుభాని, దబ్బా సుభాని, ఫరీద్, చికెన్ బాబు, సాహెబ్, జిమ్ జాని, షబ్బీర్, పలువురు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాలినడకన ద్వారకా తిరుమలకు మహిళల పాదయాత్ర

- ఎన్డీయే కూటమి గెలుపుతో మొక్కులు చెల్లించుకున్న రంగన్నగూడెం వాసులు
- జెండా ఊపి యాత్రను ప్రారంభించిన గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం (చైతన్యరథం): ఎన్డీయే కూటమి అధికారం చేపట్టడంతో కృష్ణాజిల్లా బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామపంచాయతీకి చెందిన పలువురు టీడీపీ నేతలు, మహిళా కార్యకర్తలు సోమవారం ద్వారకా తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రను టీడీపీ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు జెండా ఊపి ప్రారంభించారు. మొదటిగా గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి శాస్త్రోక్తంగా గన్నవరం నియోజకవర్గ టీడీపీ నేత యార్లగడ్డ వెంకట్రావు, రాష్ట్ర టీడీపీ నేత ఆళ్ల వెంకటగోపాల కృష్ణారావు గ్రామసర్పంచ్ కస్తూర్తి రంగమణి ఎంపిటీసీ సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, ఎంపీసీఎస్ అధ్యక్షులు మొవ్వ శ్రీనివాసరావు, గ్రామ తెలుగు మహిళ అధ్యక్షురాలు ద్రోణవల్లి నాగ శిరోమణి, ఆళ్ళ రమాదేవితో పాటు సుమారు 100 మంది తెలుగు మహిళా కార్యకర్తలు కరతాల ధ్వనుల మధ్య గోవింద నామాలు స్మరిస్తూ తెలుగుదేశం జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ సతీష్ బాబూ, ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు తదితరులు మీడియాతో మాట్లాడుతూ... గన్నవరం నియోజకవర్గంలో చరిత్రను తిరగరాసేలా యార్లగడ్డ వెంకట్రావు 37,628 ఓట్ల భారీ మెజారిటీ సాధించారని అన్నారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో గన్నవరం నియోజకవర్గాన్ని యార్లగడ్డ వెంకట్రావు అత్యంత వేగంగా అభివృద్ధి చేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు కస్తూర్తి అర్జున్‌రావు, కాట్రు పాపారావు, కోల్ప గంగాజలం, మొవ్వ విష్ణు, కనకవల్లి శేషగిరిరావు, కాట్రో సురేష్, కొల్లి సత్యనారాయణ, కస్తూర్తి సునంద, నేరుసు రమాదేవి, మొవ్వ భవాని తదితరులు పాల్గొన్నారు.

# పేదల స్థలాలలో ద్వారంపూడి అవినీతి



- సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

కాకినాడ (చైతన్యరథం): పేదవాడి స్థలాల పేరుతో కొమరగిరి ప్రాంతం నందు గత వైసిపి ప్రభుత్వంలో భూమి కొనుగోలు మరియు ల్యాండ్ ఫిల్లింగ్ లో భారీ అవినీతి జరిగిందని, కొమరగిరి లేఅవుట్ లో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టి, ప్రభుత్వ సొమ్మును కాజేసిన వారిపై చర్యలు చేపట్టడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండ బాబు పేర్కొన్నారు. కాకినాడ అర్బన్ నియోజక వర్గానికి సంబంధించి కొమరగిరిలో పేదలకు ఇచ్చిన జగనన్నలే అవుట్‌ను సోమవారం హౌసింగ్ అధికారులతో కలిసి కొండబాబు సమీక్షించి, లబ్ధిదారులతో మాట్లాడి కొమరగిరి లేఅవుట్ లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకొని, మంచినీటి సరఫరా, విద్యుత్ సమ స్యలపై చేపట్టవలసిన చర్యలపై సంబంధిత అధికారుల కు ఆదేశించారు. అనంతరం కొండబాబు మీడియాతో మాట్లాడుతూ కొమరగిరి ఇళ్ల స్థలాల భూమి సేకరణ మరియు ల్యాండ్ ఫిల్లింగ్ లో ద్వారం పూడి చంద్రశేఖర్ రెడ్డి భారీ అవినీతికి పాల్పడ్డా డని, ప్రభుత్వ ఖజానాను దోచుకోవడానికి ద్వారంపూడి కాకినాడ నగరానికి 16 కిలో మీటర్ల దూరం నందు సముద్ర తీర ప్రాంతం కొమరగిరి గ్రామంలో సుమారు 350 ఎకరాల్లో ఇళ్ల స్థలాల కోసం కోసం లేఅవుట్ వేసి, 16,500 పట్టాలు ఇవ్వగా నాలుగు సంవత్సరాలు కావస్తున్నా ఇక్కడ కేవలం 250 మంది మాత్రమే ఇల్లు నిర్మాణం చేసుకున్నారని, లబ్ధి దారుల చేత బలవంతంగా బేస్మెంట్లు వేయించి పేద వర్గాలను నట్టేయడం ఉంచాడని, సముద్ర కోతకు గురయ్యే, చిన్నపాటి వర్షానికి గురయ్యే ప్రాంతాన్ని ఎంపిక చేసి దోచుకున్నారని, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పేదవారి కోసం టిడ్కో గృహాలు నిర్మించి ఉన్నా అవి పేదవాళ్ళకు అందచేయకుండా వాటిని నిరుప యోగం చేశాడని, సాగరమాల ప్రాజెక్ట్ కోసం ఎకరం పొలం 20 లక్షలకు రైతుల నుండి ప్రభు త్వం కొనుగోలు చేస్తే, ఇక్కడ అదే భూమిలను ద్వారంపూడి 45 లక్షల పైబడి కొనుగోలు చేయించి వేల కోట్లు కాజేసాడని, ల్యాండ్ ఫిల్లింగ్ పేరుతో సుమారు 66 కోట్లు ప్రభుత్వ సొమ్మును కాజేసి, కనీస మౌలిక సదుపాయాలు కూడా ఏర్పాటు చెయ్యకుండా లబ్ధిదారులను గాలికి వదిలేసాడని, కొమ్మరిగిరి స్థలాల కొనుగోలులో జరిగిన అవినీతి పై పూర్తి సాక్షాధారాలతో నివేది కను ప్రభుత్వానికి అందజేసి, ప్రభుత్వ సొమ్ము లను కాజేసిన ద్వారంపూడిపై చర్యలు చేపట్టి, పైసాతో సహా వసూలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్, డివిజనల్ ఇంజనీర్స్,అసిస్టెంట్ ఇంజనీర్స్, నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, ఒమ్మి బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# మోసాల ప్రభుత్వం పోయింది.. మాట నిలబెట్టుకునే నాయకుడొచ్చాడు

- ఇచ్చిన హామీల్లో ఐదింటిని ఒ?కే రోజు నెరవేర్చారు
- పేదలకు అన్నం పెట్టే క్యాంటీన్లను మూసివేయించిన రాక్షసుడు జగన్
- ఇక అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పాలన సాగుతుంది
- మీడియా సమావేశంలో మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు (చైతన్యరథం): ఐదేళ్ల పాటు కుట్రలు, కుతంత్రాలతో సాగిన మోసాల ప్రభుత్వం పోయిందని.. ఇప్పుడు మాట నిలబెట్టుకునే నాయకుడు వచ్చాడని మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన నివాసంలో టీడీపీ నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ముందు చెప్పినట్టుగానే ఐదుకీలక హామీలు నెరవేరుస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఐదు ఫైల్స్ పై సంతకాలు చేశారన్నారు. పదవీ బాధ్యతలు చేపట్టిన రోజు ఆయన హామీలు నెరవేర్చడం ప్రారంభించారన్నారు. ఇందులో నిరుద్యోగుల ఆశలను నెరవేరుస్తూ.. ఏకంగా 16,347 ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేసేలా మెగా డీఎస్సీపై సంతకం చేశారన్నారు. దీనిపై నిరుద్యోగులు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసిన ఘనత కూడా చంద్రబాబుకే దక్కిందన్నారు. ఏటా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ ఇస్తామని హామీనిచ్చిన జగన్ రెడ్డి ఒక్క పోస్టు, ఒక్క క్యాలెండర్ ఇవ్వకుండా నిరుద్యోగులు, యువతను మోసం చేశారన్నారు. అలాగే ప్రజల భూములకు రక్షణ లేకుండా జగన్ రెడ్డి తీసుకొచ్చిన నల్ల భూహక్కు చట్టాన్ని రద్దు చేస్తూ చంద్రబాబు రెండవ సంతకాన్ని చేశారన్నారు. అప్రజాస్వామికంగా తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పిన విధంగానే హామీ నెరవేర్చారన్నారు. ఇక అవ్వతాతలకు ఇచ్చిన హామీ మేరకు పింఛన్



మొత్తాన్ని రూ.3వేల నుంచి ఒకేసారి రూ.4వేలకు పెంచారన్నారు. 2019లో కూడా చంద్రబాబు పింఛను రూ.2వేలు చేశారన్నారు. ఇప్పుడు 66లక్షలమందికి నాలుగు వేల చొప్పున అలాగే ఏప్రిల్ నుంచే పెరిగిన పింఛను అమలుచేస్తామన్న విధంగా రూ.7వేలు ఇవ్వనున్నట్టు తెలిపారు. ప్రతి ఏటా ఎంతో మంది విద్యార్థులు డిగ్రీలు పూర్తి చేస్తున్నా.. ఉద్యోగాలు రావడం లేదన్నారు. వారిలో నైపుణ్య మెలకువలు పెంచే విధంగా నాల్గవ సంతకం నైపుణ్య గణన మీద చేశారన్నారు. వీరిలో ఎలాంటి నైపుణ్యాలు ఉన్నాయి? పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఎలాంటి నైపుణ్యాలు అవసరమో నైపుణ్య గణనద్వారా గుర్తిస్తామన్నారు. గతంలో పేదలకు 5రూపాయలకు నాణ్యమైన భోజనం అందించేందుకు అన్నా క్యాంటీన్లను తీసుకొస్తే.. జగన్ రెడ్డి కక్ష పూరితంగా మూసివేయించారన్నారు. కానీ పేదల ఆకలిని గుర్తించిన చంద్రబాబు అన్నా క్యాంటీన్లను తెరిచే విధంగా 5వ సంతకం చేశారన్నారు. ఇన్ని రోజులు విధ్వంసాలతో సాగిన పాలన ముగిసిందని.. ఇక నుంచి ప్రజలు మెచ్చే విధంగా పాలన సాగుతుందన్నారు. ఈ సమావేశంలో కన్వీనర్ పంపు కొండప్ప, సర్పంచ్ తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు...

## జగన్ ఒక ఫర్నీచర్ దొంగ

- అతనిపై వెంటనే కేసు నమోదు చేయాలి
- పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ డిమాండ్



పల్నాడు (చైతన్యరథం): జగన్ ఒక ఫర్నీచర్ దొంగ అని, గతంలో ఇదే ఫర్నీచర్ విషయంలో నాటి నవ్యాంధ్ర తొలి స్పీకర్ గా పనిచేసిన కోడెల శివప్రసాద రావును హింసించి వేధించి పొట్టనబెట్టుకున్నారని, అధికారం కోల్పోయిన ప్రభుత్వ సొమ్ముతో కొనుగోలు చేసిన ఫర్నీచర్‌ను ఇప్పటి వరకు ప్రభుత్వానికి అప్పగించనందుకు జగన్ పై పదేళ్ల పాటు శిక్ష పడేలా కేసులు నమోదు చేయాలని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ డిమాండ్ చేశారు. లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టినా జగన్‌కి ప్రజల సొమ్ముపై ఏమాత్రం మోజు తీరలేదని, అధికారంలో ఉన్నప్పుడు తాడేపల్లి క్యాంపు కార్యాలయాన్ని సచివాలయ ఫర్నీచర్‌తో నింపేశారని అన్నారు. జగన్ తన పదవి నుంచి దిగిపోయిన కూడా ఇంత వరకు ప్రభుత్వానికి సరెండర్ చేయాల్సిన ఫర్నీచర్‌ను ఎందుకు అప్పగించలేదో చెప్పాల న్నారు. అసెంబ్లీలో ఉన్న ఒక కుర్చీ, సోఫా తన క్యాంప్ కార్యాలయంలో ఉందని మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్‌రావుపై కేసు పెట్టిన వైసీపీ ప్రభుత్వం.. ఆయనను దొంగగా ముద్ర వేసి ఆత్మహత్య చేసుకునేలా చేశారని కోడెల మరణానికి జగనే కారణమని కొమ్మాలపాటి శ్రీధర్ ఆరోపించారు. నాటి ఫర్నీచర్ ను తీసుకువెళ్లాలని అప్పటి అసెంబ్లీ కార్యదర్శికి కోడెల లేఖ రాసిన నాడు వైసీపీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా జగన్ తాను అక్రమించుకున్న ప్రభుత్వ సొమ్మును వెంటనే తిరిగి చెల్లించాలని శ్రీధర్ డిమాండ్ చేశారు.

## బాధ్యతగా ఉంటాం... ప్రజలకు సేవ చేస్తాం

- టీడీపీ ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు



ప్రత్తిపాడు (చైతన్యరథం): గడిచిన ఐదేళ్లు ప్రజాకంటక పాలన కొనసాగించిన వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు ఇటీవల ఎన్నికల్లో చావుదెబ్బకొట్టారని, అధికార మదంతో విర్రవీగితే ఎవరికైనా ఇదేగతి పడుతుందని తమ ఓటుతో ఓటర్లు చెప్పకనే చెప్పారని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు వ్యాఖ్యానించారు. వైసీపీ అరాచక పాలనతో విసిగిపోయిన ప్రజలు... ఎన్డీయే కూటమిని గెలిపించి తమపై మరింత బాధ్యతను పెట్టారని అన్నారు. తమకు ప్రజలు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా వినియోగిస్తా మన్నారు. ప్రజల నమ్మకాన్ని ఒమ్ముకాకుండా ప్రజాసేవ చేస్తామని రామాంజనేయులు వ్యాఖ్యానించారు. సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బాధ్యతలు తీసుకున్న వెంటనే ఐదు సంతకాలు చేసి చరిత్ర సృష్టించారని అన్నారు. మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్లు, సామాజిక పెన్షన్ల పెంపు, స్కిల్ గణన వంటి వాటిపై తొలి సంతకం చేసి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని అన్నారు. రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత నియంత, అరాచక పాలన చేసిందన్నారు. నియంత పాలనపై ప్రజాగ్రహాన్ని ఎన్నికల్లో చూశామని చెప్పారు. ప్రజా వేదిక కూల్చిన రోజే వైసిపి పతనం ప్రారంభమైందని అన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని బాధ్యతగా తీసుకుని ప్రజలకు మంచి చేసేందుకు కృషి చేస్తామని రామాంజనేయులు వ్యాఖ్యానించారు. దు ఓంకార్, లింగంగుంట్ల ఆదాం, ఇమ్మడి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం అన్నా క్యాంటీన్ల నిర్వహణ

- ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

విజయవాడ సెంట్రల్ (చైతన్యరథం): ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే అన్నా క్యాంటీన్లను ప్రారంభించామని 62వ డివిజన్‌లో 200 మందికి అన్నదానం చేయడం జరిగిందని నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు ఎన్నికల సందర్భంగా ఇచ్చినటువంటి హామీలను నిజం చేస్తూ మొదటి రోజు చేసినటువంటి సంతకాలలో భాగంగా అన్నా క్యాంటీన్ లు తిరిగి ప్రారంభిస్తాను అని హామీ ఇచ్చిన నేపథ్యంలో 62వ డివిజన్ ఇంచార్జ్ పైడి శ్రీను అధ్వర్యంలో 200 మందికి అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరావు పాల్గొని పేదలకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా బొండా ఉమ ప్రజలకు భోజనా లు ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ ఇచ్చినటువంటి హామీలను ఆచరణలో చూపిస్తూ తెలుగుదేశం ప్రభుత్వం రాగానే ప్రారంభిస్తామని చెప్పి ఇచ్చిన మాట ప్రకారం 2014 - 2019 పేదవాడికి పట్టెడు అన్నం పెట్టలేనటువంటి అన్న క్యాంటీన్లను తిరిగి ఈరోజు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రారంభించడం జరిగినదని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ అన్నా క్యాంటీన్ లను 100 రోజులు వ్యవధిలో



రాష్ట్రవ్యాప్తంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతామని మొన్న నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా తీసుకున్న రోజే ముఖ్యమైనటువంటి సంతకాలలో భాగంగా అన్న క్యాంటీన్ కూడా ఒకటని, పింఛన్లు 4వేల రూపాయలు పెంపుగాని ల్యాండ్ టైటిలింగ్ రద్దు చేయడం గాని మెగా డీఎస్సీని ప్రకటించడం గాని వీటితోపాటు అనేక రకాలైనటువంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రకటించడం తెలుగుదేశం పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటదన్నారు. 58వ డివిజన్ సెంటర్ నియోజ కవర్గంలో అన్నా క్యాంటీన్ ను ప్రారంభించి పేదలకు అందుబాటులో మూడు పూటలా భోజనం ఏర్పాటు చేసి వారి కడుపు నింపేటువంటి కార్యక్రమం తెలుగుదేశం ప్రభుత్వం నిర్వహిస్తున్నదని బొండా ఉమా తెలియజేశారు.

# జర్నలిజాన్ని ఒక మలుపు తిప్పిన సంపాదకుడు రామోజీరావు

- నివాళులర్పించిన ఎం.పి కేశినేని శివనాథ్ (చిన్ని)
- కుటుంబ సభ్యులను పరామర్శించిన చిన్ని

విజయవాడ (చైతన్యరథం) : రామోజీ గ్రూపు సంస్థల ఛైర్మన్ రామోజీ రావు.... తెలుగునాట ఈనాడు దినపత్రికను స్థాపించి.. తెలుగు పత్రికా రంగాన్ని మలుపు తిప్పిన సంపాదకుడు చెరుకూరి రామోజీరావు అని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) స్మరించుకున్నారు. తెలుగుప్రజల్లో దినపత్రికల పట్ల ఆసక్తిని, అభిరుచులను పెంపొందించడంలో రామోజీరావు విశేషమైన



కృషి చేశారని కొనియాడారు. సోమవారం ఫిల్మ్‌సిటీలోని రామోజీరావు నివాసానికి వెళ్లారు. ఇటీవల దివంగతులైన రామోజీరావు చిత్ర పటం వద్ద కేశినేని చిన్ని నివాళులర్పించారు.రామోజీరావు తనయుడు ఈనాడు ఎండి కిరణ్‌తో పాటు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామోజీరావు లేని లోటు పత్రికా రంగానికే కాదు, తెలుగు సాంస్కృతిక రంగానికి తీరని వెలితిగా భావిస్తున్నట్లు కేశినేని శివనాథ్(చిన్ని) తెలియపర్చారు.

# వైసీపీ నాయకులు ఆక్రమించిన అన్న క్యాంటీన్ భవనాలను తక్షణం ఖాళీ చేయాలి

- డిమాండ్ చేసిన టీడీపీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్

చిత్తూరు (చైతన్యరథం): 2019లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అప్పటివరకు నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ భవనాలను వైసీపీ నాయకులు ఆక్రమించారని, వెంటనే వాటిని తొలగించాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ డిమాండ్ చేశారు. వైసీపీ ఎమ్మెల్యేలు, పేదల కడుపు నింపుతున్న అన్నా క్యాంటీన్లను మూసేసి, పేదల కడుపు కొట్టి,



పెత్తందారులకు ఈ క్యాంటీన్లు భవనాలను అప్పగించారని అన్నారు. వైసీపీ నాయకులకు ఈ క్యాంటీన్ భవనాలు అప్పగించడంతో వారు సొంతంగా హెటళ్ళు, టీ షాపులు, జిరాక్స్ షాపులు, కిరాణా షాపులు నిర్వహించుకుంటున్నారని అన్నారు. కొన్నిచోట్ల వీటిని సచివాలయ భవనాలు కూడా వినియోగించుకుంటున్నారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడంతో అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభం కాబోతున్నాయని, ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభం కావడం శు భసూచికమన్నారు. ఇన్నాళ్లు అన్న క్యాంటీన్లను అక్రమించుకున్న వారు వెంటనే వాటిని ఖాళీ చేయాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో కొనసాగుతున్న వారు ప్రభుత్వ జీవో ఎం.ఎస్. నెంబర్ 48, 07-06-24ను అనుసరించి వెంటనే వారి పదవులకు రాజీనామా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రావు, టీడీపీ కార్యదర్శి మధుయాదవ్, బాలకృష్ణ నాయుడు, బాబు నాయుడు, రామచంద్రయ్య, భరత్ తదితరులు పాల్గొన్నారు.



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**పోలవరం ప్రాజెక్ట్‌ను పరిశీలించిన చంద్రబాబు**

- అధికారులతో సమీక్ష
- జరిగిన నష్టంపై ఆరా

7

# మనసంతా పోలవరమే...









- నా శ్రమంతా బూడిదలో పోసిన పన్నీరు చేశారు
- ప్రాజెక్ట్ దుస్థితి బాధ, ఆవేదన, కోపాన్ని కల్గిస్తోంది.
- జగన్ క్షమించరాని నేరం చేశారు
- మూర్ఖుడి పరిపాలనకు పోలవరం ఓ కేస్ స్టడీ
- రివర్స్ టెండరింగ్‌తో ప్రాజెక్ట్ కుదేలైంది
- 2020కి పూర్తవాల్సిన ప్రాజెక్ట్‌ను అస్తవ్యస్తం చేశారు
- పోలవరం వద్ద విలేకరుల సమావేశంలో సీఎం చంద్రబాబు
- పోలవరానికి 31వ సారి పర్యటన

- వివరాలు 2 లో..

## పొలిటికల్ పెన్‌కౌంటర్



జనం జగన్‌ను మాజీ చేసినా.. ప్రజాధనంతో కొన్న ఫర్నీచర్‌ను తాడేపల్లి ప్యాలెస్‌లో ఇంకా వాడుతుండటంపై జనం ఛీత్కరించుకుంటున్నారు. ఈ విషయంలోనే కదా గతంలో కోడెలను వేధించి ప్రాణం తీశారంటూ చర్చించుకుంటున్నారు.

కోట్లు కోట్లు మింగినావు
తీరలేద.. దాహార్తి!
పావలాకు, అర్ధణాకు
ఎందుకంత కక్కుర్తి!!

దొంగాటలు మానలేదు
అధికారం లేకున్నా..!
నవ్వుతుంద్రు జనంచూసి
ఇదేంతెగులు నీకన్నా!!

కుర్చీలు, టేబుళ్లకు
చేతివాటమేంటి కాక!
ఎంత బతికి ఏమున్నది
ఇంటెనకే సచ్చినాక..!!

ప్రాణమొదిలె.. ఆనాడు
మాటపడని కోడెల..!
నీ ప్రాణం నిగ్గుపడదు
దొంగతనం కేసుల!!

-మహాదేవ

## లోకేష్ 'ప్రజాదర్బార్'లో వినతుల వెల్లువ!

నేనున్నానంటూ మంగళగిరి ప్రజలకు యువనేత భరోసా

- వివరాలు 3 లో..



## చంద్రబాబు చెప్పారని సంయమనం పాటిస్తున్నాం

రిషికొండ చిత్రాలు ఇంకా చాలా ఉన్నాయి: లోకేష్

10

పార్టీకి ప్రభుత్వానికి మధ్య

## వారధి మీరే

- మీ కష్టాన్ని చూసి రాష్ట్ర అధ్యక్షుడిగా కీలక బాధ్యతలిచ్చాం
- సీనియర్ల సూచనలు, జూనియర్ల మద్దతుతో పార్టీలో యువరక్తాన్ని చేర్చండి
- పల్లా శ్రీనివాసరావుకు సీఎం చంద్రబాబు మార్గనిర్దేశం



4

ఎవడబ్బ సొమ్మని..

## కులికేవూ.. జగన్!?

- 'రుషికొండ' రహస్యంపై రాష్ట్ర జనం ఫైర్
- విశాఖ తీరాన జగన్ ఆధునిక అంత:పురం
- మరోసారి బయటపడ్డ జగన్ నిజస్వరూపం
- బాధ్యులపై కఠిన చర్యలకు నవ్యాంధ్రుల డిమాండ్

- వివరాలు 5 లో..

## 24 నుంచి 26 వరకు అసెంబ్లీ సమావేశాలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలు ఈ నెల 24 నుంచి ప్రారంభం కానున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారి అసెంబ్లీ సమావేశం కానుంది. మూడు రోజులపాటు జరిగే సమావేశాలు 26వ తేదీతో ముగుస్తాయి. వాస్తవానికి ఏపీ అసెంబ్లీ సమావేశాలు జూన్ 19 నుంచి నిర్వహించాలని భావించారు. అయితే, గవర్నర్ అబ్దుల్ నజీర్ బక్రీద్ సెలవుల్లో ఉండడంతో, ఏపీ అసెంబ్లీ సమావేశాలను ఈ నెల 24 నుంచి జరపాలని నిర్ణయించారు. ఈ నెల 24న ప్రొటెం స్పీకర్‌ను ఎన్నుకుంటారు. అనంతరం కొత్త ఎమ్మెల్యేలతో ఆయన ప్రమాణ స్వీకారం చేయిస్తారు.

### ఇది సిక్కోలు ప్రజల విజయం

- అభినందన సభలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు
- రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా చేస్తాం: అచ్చెన్నాయుడు

8

### జగన్‌పై ప్రేమ ఉంటే పోలీసు ఉద్యోగాలు వదిలేయాలి:అనిత

10

రుషికొండ మహల్‌కు పెట్టిన రూ.500 కోట్లతో..

### 25 వేల మంది పేదలకు ఇళ్లొచ్చేవి: వర్ల రామయ్య

8

### టీటీడీ నిధుల్ని దోచుకున్నారు.. తప్పించుకోలేరు: విజయ్‌కుమార్

11

### తెల్లరేషన్ కార్డుదారులకు కందిపప్పు, పంచదార

8

### కోడెలకు ఒక న్యాయం... జగన్‌కు మరో న్యాయమా?

4

### పశ్చిమ బెంగాల్‌లో ఘోర రైలు ప్రమాదం 15 మంది మృతి

19